## గోరఖ్‌నాథ్ ఆలయంలో సీఎం యోగి కన్యా పూజ..

### ప్రజలకు కీలక విజ్ఞప్తి

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోమవారం మహానవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోరఖ్‌పూర్‌లోని గోరఖ్‌నాథ్ ఆలయంలో సంప్రదాయబద్ధంగా కన్యా పూజ నిర్వహించారు. శరన్నవరాత్రులలో భాగంగా తొమ్మిదో రోజున నిర్వహించే ఈ విశిష్ట పూజలో ఆయన పాల్గొన్నారు. శక్తి స్వరూపిణులైన బాలికలను ఆరాధించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ స్వయంగా బాలికల పాదాలను ప్రక్షాళన చేసి, వారికి తిలకం దిద్దారు. అనంతరం హారతి ఇచ్చి, పూజలు నిర్వహించి, వారికి వస్త్రాలు, ప్రసాదం, దక్షిణలను సమర్పించి గౌరవించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.


# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:75 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | మంగళవారం, అక్టోబర్ 20, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## నారా లోకేశ్‌తో మిజోరం సీఎం భేటీ..



- మున్సిపల్ ఎన్నికలపై విపక్షాలకు లోకేశ్ చురకలు
- ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలిసిన మిజోరం సీఎం లాల్‌దుహోమా
- పురపాలక ఎన్నికలకు 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయన్న లోకేశ్
- ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందని చెప్పడానికి నిదర్శనమని వ్యాఖ్య

మిగతాది 2లో

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు..



- కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు
- మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్‌ఎస్ నోటీసులు
- నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్
- సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్‌ఎస్ డిమాండ్

తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన

మిగతాది 2లో

## వర్షాలు తగ్గితే భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం

- గోదావరి నీటి నిల్వపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన
- సూపర్ ఎల్‌నినోతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తుమ్మల వ్యాఖ్య
- గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం చర్యలు
- దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం
- భద్రాద్రి జిల్లా అమ్మగారిపల్లి వద్ద ఆనకట్టను మంత్రి పరిశీలన



మిగతాది 2లో

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్టను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని చెప్పారు.

## నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలి

- నష్టాన్ని వారి నుంచే వసూలు చేయండి: పవన్ కల్యాణ్
- తిరుపతి జిల్లాలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటన



మిగతాది 2లో

## గత ఎన్నికల్లో బలవంతపు ఏకగ్రీవాలు

- సీఎం చంద్రబాబు పిలుపు
- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి మూడు రెట్ల వేగంతో సాగుతుందని హామీ
- అభ్యర్థుల ఎంపికలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 63.6 శాతం స్థానాలు కేటాయింపు
- విద్యావంతులకు, విధ్వంసకారులకు మధ్య జరుగుతున్న పోరు ఈ ఎన్నికలు
- గత ప్రభుత్వ హయాంలోని అరాచకాలపై వీడియోలను ప్రదర్శించిన ముఖ్యమంత్రి



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కడితే, కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాల కలయికతో 'ట్రిపుల్ ఇంజన్' వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్ఠం చేసేలా ఈ ఎన్నికల ఫలితాలు ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలతో క్షేత్రస్థాయిలో నాయకత్వం బలపడుతుందని, అందుకే సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపికలో ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని వివరించారు.పట్టణ స్థానిక ఎన్నికల్లో మాదిరిగానే గ్రామీణ ఎన్నికల్లోనూ ఇదే స్థాయిలో కసరత్తు చేస్తామన్నారు. 'ఆయారాం గయారాం' సంస్కృతికి స్వస్తి పలుకుతూ, మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభీష్టానికి ప్రాధాన్యతనిస్తూ, సామాజిక పునరేకీకరణ (సోషల్ రీ-ఇంజనీరింగ్) చేపట్టామని చెప్పారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు 63.6 శాతం స్థానాలు కేటాయించామని, ఒక్క బీసీలకే 35 శాతానికి పైగా సీట్లు ఇచ్చి పెద్దపీట వేశామని వెల్లడించారు.

మిగతాది 2లో

## తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు



మిగతాది 2లో

- ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు
- తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ
- హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ తరుణ్ జోషీ గారి కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి గారు, మల్లు రవి గారు,



## నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలి

- కవిత డిమాండ్
- కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

మిగతాది 2లో

## ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

- కరవు, ఎల్ నినో ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం, ఆరుగురు మంత్రులతో కమిటీ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కమిటీ చైర్మన్ బాధ్యతలు
- కమిటీలో మొత్తం ఆరుగురు మంత్రులకు చోటు
- కరవు పరిస్థితులను పర్యవేక్షించి



ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్న కమిటీ

మిగతాది 2లో

## తప్పుడు ప్రచారానికి తెలుగుదేశం పార్టీ చెక్ పెట్టింది

- విజయవాడ మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకు టీడీపీ పూర్తి మద్దతు
- సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించిన పార్టీ
- రాధాను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపు



మిగతాది 2లో

- కులతత్వం రెచ్చగొట్టేవారికి బుద్ధి చెప్పాలని కోరిన టీడీపీ

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికల నేపథ్యంలో, కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ అభ్యర్థిత్వంపై

# గత ఎన్నికల్లో బలవంతపు ఏకగ్రీవాలు

మొదటి పేజీ తరువాయి

విద్యావంతులు, యువత, మహిళలు, పార్టీకి సేవలందించిన వారికే టికెట్లు ఇచ్చామని, ప్రతి మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించామని చంద్రబాబు పేర్కొన్నారు.

## చెప్పాం.. చేస్తున్నాం..

2024 సార్వత్రిక ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, ఇది అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమమని కొనియాడారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేస్తున్నామని, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. విశాఖ, విజయవాడల్లో సంపూర్ణ హక్కులతో ఇళ్ల పట్టాలు, 'రాజముద్ర'తో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, డేటా సెంటర్ల నుంచి డిఫెన్స్ ప్రాజెక్టుల వరకు భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. 2029 నాటికి 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, గోదావరి-కావేరి అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య పోటీ

ఈ స్థానిక ఎన్నికలు విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య జరుగుతున్న పోటీ అని చంద్రబాబు అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ అజెండా అయితే, హింసను ప్రేరేపించడమే 'గొడ్డలి పార్టీ' విధానమని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడినా ఆ పార్టీకి బుద్ధి రాలేదని, స్థానిక ఎన్నికల్లోనూ విధ్వంసానికే ప్రాధాన్యత ఇస్తోందని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు తన అవినీతి, అక్రమాల నుంచి రక్షణ పొందేందుకే 'జెన్-జీ' అంటున్నారని, వారిని పావులుగా వాడుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. "గొడ్డలి పార్టీ చేసిన అకృత్యాల నుంచి జెన్-జీ కాపాడాలా?" అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో నాటి అక్రమాలను ప్రశ్నించిన ఎస్ఈసీపైనే ఎదురుదాడి చేసి, ఆయన ప్రాణరక్షణ కోసం కేంద్రాన్ని ఆశ్రయించే దుస్థితి కల్పించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూములను దోపిడీ చేయాలని చూశారని, ప్రజల ఆస్తులపై నాటి సీఎం తన బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు.

# నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

- వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదుకు పవన్ ఆదేశం
- నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలని అధికారులకు సూచన
- ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం క్షమించరాని నేరమన్న డిప్యూటీ సీఎం

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం అనంతసముద్రం-పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య కొత్తగా నిర్మించిన రోడ్డును వైసీపీ నేత ధ్వంసం చేసిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని, ధ్వంసమైన రోడ్డుకు అయిన ఖర్చును వారి నుంచే వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా వారం రోజుల క్రితమే రూ. 4.75 కోట్ల వ్యయంతో ఈ గ్రావెల్ రోడ్డును నిర్మించారు. అయితే, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తి, వెంకటసుబ్బారెడ్డి అనే మరో వ్యక్తి సహాయంతో ట్రాక్టర్‌తో రోడ్డును దున్ని సుమారు 100 మీటర్ల మేర ధ్వంసం చేశారు. గ్రామస్థులు అందించిన సమాచారంతో అధికారులు ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సోమవారం ఈ విషయంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ధ్వంసం వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసి, నిందితులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించి ఆ మొత్తాన్ని వారి నుంచే రాబట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడిన వ్యక్తులతో పాటు వారి వెనుక ఉన్న శక్తులను కూడా చట్టం ముందు నిలబెట్టాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. నిందితులను ఈరోజు సాయంత్రంలోగా అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని అధికారులు ఉప డిప్యూటీ సీఎంకు తెలిపారు.

# తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు, పలువురు ప్రజాప్రతినిధులు, డీజీపీ సీవీ ఆనంద్ గారు, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ జోషీ గారితో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. పగటి వేళల్లో అత్యవసరమైతే తప్ప ఎయిర్ కండిషనర్లను (ఏసీ) వినియోగించవద్దని, వాటిని కూడా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్దే నిర్వహించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరాయంగా సరఫరా అందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, పారిశ్రామిక యాజమాన్యాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే తాగునీరు, విద్యుత్ కొరతను నివారించేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంజయ్ జాజు సూచించారు. ఈ అంశంపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం, కేబినెట్ సబ్-కమిటీ భేటీ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

## నీటి కష్టాలు.. అక్రమ మోటార్లపై ఉక్కుపాదం

స్థానిక నీటి వనరుల నుంచి వ్యవసాయానికి అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడేస్తుండటంతో, విద్యుత్ లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఇంధన శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. మంజీరా, సింగూరు రిజర్వాయర్ల నుంచి నీటి లభ్యత లేకపోవడంతో, అక్కడి నుంచి అందాల్సిన 110 మిలియన్ గ్యాలన్ల నీటిని మిషన్ భగీరథ , కృష్ణా నది వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలకు తప్ప నిర్మాణాలకు, ఇతర పనులకు కొత్త బోర్ల తవ్వకానికి అనుమతులు మంజూరు చేయవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ నల్లా కనెక్షన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడ్తున్న వారిపై 'హైడ్రా' సహకారంతో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 1 నుంచి నిర్మాణాలకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని (ఎస్‌టీపీ వాటర్) సరఫరా చేయనున్నట్లు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతున్నాయని, తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తున్నామని మరో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు.

# 22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయండి: ఈసీకి వైసీపీ వినతి

- 22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయాలని ఈసీని కోరిన వైసీపీ
- టీడీపీ దాడులతో నామినేషన్లు వేయలేకపోయామని ఆరోపణ
- హింసాత్మక ఘటనలపై ఎన్నికల కమిషనర్‌కు వీడియో ఆధారాలు అందజేత
- 488 వార్డుల్లో అభ్యర్థులు లేకుండా పోయారని ఫిర్యాదులో వెల్లడి
- కుప్పం ఛైర్మన్ అభ్యర్థి కిడ్నాప్ అయ్యారని, పలువురిపై దాడులు జరిగాయని ఆందోళన

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** రాష్ట్రంలోని 22 పట్టణ స్థానిక సంస్థల్లో కొత్తగా నామినేషన్లు స్వీకరించాలని లేదా ఎన్నికలను వాయిదా వేయాలని వైసీపీ నేడు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) కోరింది. అధికార టీడీపీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ నేతల బృందం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి ఫిర్యాదు చేసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, నారాయణమూర్తి తదితరులు కమిషనర్‌ను కలిసి దాడులకు సంబంధించిన వీడియో ఆధారాలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను, మూడు వినతిపత్రాలను సమర్పించారు. అనంతరం అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలు తమ నామినేషన్ పత్రాలను చించివేశారని, కొన్నిచోట్ల పోలీసులు వారికి సహకరించగా, మరికొన్ని ప్రాంతాల్లో పోలీసులే స్వయంగా పత్రాలను



లాక్కున్నారని ఆరోపించారు. ఈ 22 పురపాలక సంఘాల్లో మొత్తం 809 వార్డులు/డివిజన్లు ఉండగా, కేవలం 321 చోట్ల మాత్రమే తమ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగలిగారని వైసీపీ వివరించింది. మిగిలిన 488 చోట్ల తమ పార్టీ తరఫున అభ్యర్థులే లేకుండా చేశారని, 8 మున్సిపల్ ఛైర్మన్ పదవులకు కూడా నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని తెలిపింది. మైదుకూరులో 19 నామినేషన్ పత్రాలను చించివేసిన నేపథ్యంలో ఎన్నికల సంఘం అక్కడ ఎన్నికలను వాయిదా వేసిందని, అదే తరహా చర్యలు ఈ 22 ప్రాంతాల్లోనూ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీలు మిథున్ రెడ్డి, గురుమూర్తి, అవినాశ్ రెడ్డిపై జరిగిన దాడులను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆత్మకూరు, కనిగిరిలో స్క్రూటినీ కేంద్రాల్లోనే నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. ప్రొద్దుటూరు, కుప్పంలో వైసీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయని, కుప్పంలో ఛైర్మన్ అభ్యర్థి విజయ్ కుమార్ అపహరణకు గురయ్యారని, ఆయన ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అపహరణకు గురైన అభ్యర్థులను వెంటనే కాపాడి, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు. సీసీటీవీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్న హైకోర్టు ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని, హింసకు పాల్పడిన టీడీపీ నేతలపై కేసులు నమోదు చేయాలని, వారికి సహకరించిన అధికారులను ఎన్నికల విధుల నుంచి తక్షణమే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ బీసీ సర్టిఫికెట్ల అంశాన్ని నిబంధనల ప్రకారం, ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా

# నారా లోకేశ్‌తో మిజోరం సీఎం భేటీ..

మొదటి పేజీ తరువాయి



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో మిజోరం ముఖ్యమంత్రి లాల్‌దుహోమా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లాల్‌దుహోమాను శాలువాతో సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో జరుగుతున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఎన్నికలకు రికార్డు స్థాయిలో 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పార్టీ, ప్రతి వర్గం, నలుమూలల నుంచి అభ్యర్థులు ముందుకు రావడం ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందనడానికి నిదర్శనమని అన్నారు. ఒక్క ఓటు కూడా పడకముందే అక్రమాలు జరిగాయని ఆరోపించే వారు ఒక విషయం గుర్తుంచుకోవాలని లోకేశ్ హితవు పలికారు.

# 50 డిగ్రీలకు చేరనున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి

తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. నీటి లభ్యత తగ్గితే విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని తుమ్మల సూచించారు. నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. గోదావరి నీటిని నిల్వ చేసే ప్రయత్నాల్లో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# తప్పుడు ప్రచారానికి తెలుగుదేశం పార్టీ చెక్ పెట్టింది

మొదటి పేజీ తరువాయి

చేస్తూ అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. కొద్ది రోజులుగా రాధా అభ్యర్థిత్వంపై టీడీపీలో భిన్నాభిప్రాయాలు ఉన్నట్లుగా సాగుతున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, అది పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పింది. ఈ మేరకు టీడీపీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందరూ చూస్తున్నారు. ఇప్పుడు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా కూటమి అభ్యర్థినే గెలిపించుకుందాం," అని పిలుపునిచ్చింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడిగా బరిలో నిలిపిన వంగవీటి రాధాకృష్ణను తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని కోరింది. పేరుతో రెచ్చగొట్టి ఓట్లు చీల్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అలాంటి కుట్రలను తిప్పికొట్టాలని టీడీపీ తన ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. "కులం పేరుతో ఎవరు ఎన్ని విధాలుగా రెచ్చగొట్టినా కూటమి ఓటు చీలకుండా మన అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణను గెలిపించుకుందాం. కులతత్వం రెచ్చగొడుతున్న వారికి దీటుగా సమాధానం ఇద్దాం" అని పార్టీ శ్రేణులకు, ప్రజలకు స్పష్టం చేసింది. రాధా గెలుపు కోసం కూటమిలోని మూడు పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయని, ఆయన విజయంతో విజయవాడ కార్పొరేషన్‌ను అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని టీడీపీ భరోసా ఇచ్చింది.

# ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో నెలకొన్న కరవు, ఎల్ నినో పరిస్థితులను సమీక్షించి, నివారణ చర్యలు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా వ్యవహరించనుండగా, ప్రణాళికా శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సంబంధిత శాఖలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలకు ప్రాధాన్యత ఇవ్వనుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తుంది. నైరుతి రుతుపవనాల సమయంలో రాష్ట్రంలో 17 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో అనేక మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కరవు నివారణ చర్యలపై దృష్టి సారించి, ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది.

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు..

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జననాడి:** కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది. తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది.

# నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలి

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు.

## కాఫర్ డ్యాం నిర్మించాలి -టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత






**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి లక్ష్మీ పంపుహౌస్‌ను టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత సందర్శించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ వ్యూ పాయింట్ నుంచి గోదావరి ప్రవాహన్ని పరిశీలించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నెలకొన్న నీటి సమస్యను పరిశీలించేందుకు కవిత పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ చీఫ్ మాట్లాడుతూ.. ప్రాణహిత నీటిని మళ్లించేందుకు కాఫర్ డ్యాం నిర్మించాలని డిమాండ్ చేశారు. నవంబర్ నెలాఖరులోగా కాఫర్ డ్యాంను నిర్మించకుంటే కన్నెపల్లి పంపు హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.మేడిగడ్డను బూచీగా చూపి రైతులకు నష్టం చేయవద్దని కవిత అన్నారు. ప్రశ్నించి, పోరాడటమే కాకుండా ప్రభుత్వానికి పరిష్కార మార్గాలను చెబుతున్నామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలన్న చిత్తశుద్ధితో తాము ఇక్కడ వరకు వచ్చామని తెలిపారు. ఏదో రాజకీయాలు చేస్తూ టీవీల్లో కనిపించాలనే ఉద్దేశం ఉన్న పార్టీ టీఆర్ఎస్ కాదని.. తాము చేసిన సూచనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని రైతులకు మేలు చేయాలని కవిత డిమాండ్ చేశారు

## స్వచ్ఛతా హీ సేవా--2026 విజయవంతం
## 9,845 లక్షిత ప్రాంతాల రూపురేఖలు మార్చిన స్వచ్ఛతా కార్యక్రమాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (ట్రైనెట్ న్యూస్):**
కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవా--2026' ప్రచార కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, అనుబంధ కార్యాలయాలు పాల్గొన్నాయి.
ప్రచారంలో భాగంగా 9,845 స్వచ్ఛతా లక్షిత ప్రాంతాలను మెరుగుపరిచారు. మొత్తం 937 బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడంతోపాటు, జలవనరుల శుద్ధికి 143 కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాధుల నివారణ లక్ష్యంగా 276 ఆరోగ్య పరీక్షా శిబిరాలను ఏర్పాటు చేశారు.
న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్--3లో సెప్టెంబర్ 17న



మంత్రిత్వ శాఖ కార్యదర్శి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, భాగస్వామ్య సంస్థలు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, స్వచ్ఛతా కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు.

## స్వచ్ఛత, పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
## స్పెషల్ క్యాంపెయిన్--6లో 90 శాతం ప్రజా ఫిర్యాదుల పరిష్కారం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (ట్రైనెట్ న్యూస్):**
కార్యాలయాల్లో స్వచ్ఛతను పెంపొందించడం, రికార్డుల నిర్వహణను మెరుగుపరచడం, పెండింగ్ అంశాలను పరిష్కరించడం లక్ష్యంగా కేంద్ర భూ వనరుల శాఖ స్పెషల్ క్యాంపెయిన్--6ను అమలు చేస్తోంది. శాఖ కార్యదర్శి పర్యవేక్షణలో ప్రతి వారం ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నిర్ణీత గడువులో లక్ష్యాల సాధనకు చర్యలు చేపడుతోంది.ప్రచారంలో గుర్తించిన 12 పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ఐదింటిని పూర్తి చేశారు. నిర్దేశిత లక్ష్యంలో 90 శాతం ప్రజా ఫిర్యాదులను పరిష్కరించారు. రికార్డుల నిర్వహణలో భాగంగా 1,280 భౌతిక ఫైళ్లలో 945, మొత్తం 501 ఈ--ఫైళ్లలో 242ను సమీక్షించారు. నిబంధనల మేరకు వాటిని భద్రపరచడం, తొలగించడం లేదా ముగించడం కోసం పరిశీలించారు. కార్యక్రమ పురోగతిని పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగానికి చెందిన ఎస్‌సీడీపీఎం పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారు.
ఉద్యోగుల్లో అవగాహన పెంచేందుకు సెప్టెంబర్ 29న 'స్వచ్ఛత--జల సంరక్షణ' అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 30న ఉద్యోగులకు యోగా కార్యక్రమంతోపాటు పారిశుద్ధ్య, హౌస్‌కీపింగ్ సిబ్బందికి సన్మానం చేశారు. అక్టోబర్ 1న న్యూఢిల్లీలోని స్కోప్ కాంప్లెక్స్ సమీపంలోని ప్రజా పార్కులో శ్రమదానం చేపట్టారు. అక్టోబర్ 1 నుంచి 15 వరకు స్వచ్ఛత పక్షోత్సవాలను నిర్వహించారు.
'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2న ఇళ్ల వద్ద, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని అధికారులు, సిబ్బందిని ప్రోత్సహించారు. ఉద్యోగుల కోసం మరో యోగా కార్యక్రమం, మానసిక ఆరోగ్యంపై ఉపన్యాసం, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నారు. పరిశుభ్రమైన, సమర్థమైన, ప్రజలకు వేగంగా స్పందించే కార్యాలయ వాతావరణాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు శాఖ తెలిపింది.

## స్పెషల్ క్యాంపెయిన్--6లో డీఎస్ఐఆర్ గణనీయ పురోగతి
## ల7,781 ఫైళ్ల సమీక్ష.. 95 ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (ట్రైనెట్ న్యూస్):**
ప్రత్యేక ప్రచార కార్యక్రమం--6 అమలులో శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన విభాగం (డీఎస్ఐఆర్) గణనీయ పురోగతి సాధించింది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఈ విభాగం అక్టోబర్ 2 నుంచి పరిశుభ్రత, పెండింగ్ అంశాల పరిష్కారం, ఈ--వ్యర్థాల తొలగింపు, సమర్థ రికార్డుల నిర్వహణకు ప్రాధాన్యమిస్తూ కార్యక్రమాలు చేపడుతోంది.డీఎస్ఐఆర్ కార్యదర్శి మార్గదర్శకత్వంలో, నోడల్ అధికారి పర్యవేక్షణలో సీఎస్ఐఆర్, సీఈఎల్, ఎన్ఆర్‌డీసీ సంస్థల సమన్వయంతో లక్ష్యాల సాధనకు చర్యలు కొనసాగుతున్నాయి. సమీక్షించాలని నిర్దేశించుకున్న 9,805 భౌతిక ఫైళ్లలో ఇప్పటివరకు 7,781 ఫైళ్లను పరిశీలించి, 1,448 ఫైళ్లను తొలగించారు.
ఈ--ఫైళ్ల సమీక్ష, నిబంధనల సరళీకరణలో వందశాతం లక్ష్యాలను సాధించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా ఫిర్యాదులు, అప్పీళ్లలో 95 శాతం పరిష్కరించారు. దేశవ్యాప్తంగా 150 ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలనే లక్ష్యానికి గాను డీఎస్ఐఆర్, సీఎస్ఐఆర్ ప్రధాన కార్యాలయాలు, పరిశోధనశాలల్లోని 95 ప్రాంతాల్లో కార్యక్రమాలు పూర్తయ్యాయి.ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రూ.12,08,047 ఆదాయం సమకూరగా, 2,980 చదరపు అడుగుల స్థలం వినియోగానికి అందుబాటులోకి వచ్చింది. మిగిలిన వ్యవధిలో కార్యకలాపాలను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తిగా సాధించాలని డీఎస్ఐఆర్ భావిస్తోంది. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆరోగ్యకర భారత నిర్మాణానికి అనుగుణంగా మెరుగైన కార్యాలయ వాతావరణాన్ని కల్పించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపింది.

## ఎన్‌సీఈఆర్‌టీకి చందక కిరణ్ కుమారి ప్రాజెక్టు ఎంపిక
## ఎస్. అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు

**ఎన్‌సీఈఆర్‌టీకి చందక కిరణ్ కుమారి ప్రాజెక్టు ఎంపిక ఎస్. అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు**



**రౌతులపూడి:** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం ఎస్. అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు చందక కిరణ్ కుమారి రూపొందించిన వినూత్న విద్యా ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ఆమె ప్రాజెక్టుకు చోటు లభించింది.
విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాల పెంపే లక్ష్యం'జీవశాస్త్ర బోధన ద్వారా మాధ్యమిక పాఠశాల విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాల పెంపు' అనే అంశంపై కిరణ్ కుమారి ఈ ప్రాజెక్టును రూపొందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, తార్కిక విశ్లేషణ, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, పరిశీలనా నైపుణ్యాలను పెంపొందించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. వినూత్న బోధనా పద్ధతులు, ప్రయోగాల ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై ఈ ప్రాజెక్టు దృష్టి సారిస్తుంది.
దేశవ్యాప్తంగా 27 ప్రాజెక్టులు ఎంపిక
అందించిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా 27 ప్రాజెక్టులు ఎంపిక కాగా, ఆంధ్రప్రదేశ్ నుంచి ఐదు ప్రాజెక్టులకు అవకాశం లభించింది. మారుమూల గ్రామీణ ప్రాంతంలోని ఎస్. అగ్రహారం పాఠశాల ఉపాధ్యాయురాలి ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలో చోటు దక్కడం పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యా రంగంలో వినూత్న ఆలోచనలు, ప్రయోగాత్మక బోధనా విధానాలు అభివృద్ధి చెందుతున్నాయనడానికి ఈ ఎంపిక ఒక ఉదాహరణగా నిలుస్తోంది.
లఈ సందర్భంగా చందక కిరణ్ కుమారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. రమణ బాబు, సహచర ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, నైపుణ్యాలను పెంపొందించేలా మరిన్ని వినూత్న బోధనా పద్ధతులను అమలు చేయాలని ఆకాంక్షించారు.

## శీతల జలాల మత్స్య సాగుతో పర్వత ప్రాంతాలకు ఆర్థిక బలం
## ట్రౌట్ చేపల పెంపకం, ఎగుమతుల విస్తరణపై కేంద్ర కార్యదర్శి సమీక్ష

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
హిమాలయ రాష్ట్రాల్లో శీతల జలాల మత్స్య సాగును గ్రామీణ ఉపాధి, ఆదాయ వృద్ధికి ప్రధాన వనరుగా అభివృద్ధి చేయాలని కేంద్ర మత్స్యశాఖ కార్యదర్శి డాక్టర్ అభిలక్ష్ లిఖి పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లోని పితోరాగఢ్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో కోల్డ్‌వాటర్ ఫిషరీస్ క్లస్టర్ అభివృద్ధి, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) అమలు, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ట్రౌట్ చేపల పెంపకందారులు, రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు, పరిశోధన సంస్థలు, నాబార్డు తదితర సంస్థల ప్రతినిధులు ప్రత్యక్షంగా, వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.
దేశంలోని హిమాలయ ప్రాంతాలు రెయిన్‌బో ట్రౌట్ చేపల పెంపకానికి అనుకూలంగా ఉన్నాయని లిఖి తెలిపారు. ఈ వనరులను సమర్థంగా వినియోగించేందుకు ఉత్తరాఖండ్‌లోని పితోరాగఢ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని కుల్లు, జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్, లడఖ్‌లోని కార్గిల్‌లో ప్రత్యేక మత్స్య క్లస్టర్లను కేంద్రం ప్రకటించినట్లు వివరించారు.
ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, లడఖ్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో పీఎంఎంఎస్‌వై కింద 5,600కు పైగా చేపల పెంపక కాలువలు, 54 హ్యాచరీలు, 293 శీతల గిడ్డంగులు, 260 చేపల దాణా తయారీ యూనిట్లకు అనుమతులు మంజూరయ్యాయి. గత దశాబ్దంలో ట్రౌట్ ఉత్పత్తి ఆరు రెట్లు పెరిగి, ఏటా దాదాపు ఐదు వేల మెట్రిక్ టన్నులకు చేరింది. పర్వత రాష్ట్రాల్లో మత్స్యరంగ మౌలిక వసతుల బలోపేతానికి రూ.2,299 కోట్లకు




పైగా పెట్టుబడులు పెట్టినట్లు సమావేశంలో వెల్లడించారు.ఉత్తరాఖండ్‌లో గత ఆరేళ్లలో రూ.317 కోట్ల పెట్టుబడులతో 1,638 చేపల పెంపక కాలువలు, పది హ్యాచరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ఇండో--టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) పోస్టులకు ఇప్పటికే రూ.2.10 కోట్ల విలువైన 45 మెట్రిక్ టన్నులకు పైగా ట్రౌట్ చేపలను సరఫరా చేసినట్లు తెలిపారు. రాష్ట్రం నుంచి ఈ ఏడాది జూన్‌లో నేపాల్‌కు తొలిసారిగా ఐదు మెట్రిక్ టన్నుల ట్రౌట్ చేపలను ఎగుమతి చేయడాన్ని కేంద్ర కార్యదర్శి అభినందించారు.చేప పిల్లల కొరత, దాణా సరఫరాలో ఇబ్బందులు, తక్కువ ఉత్పాదకత, శీతల రవాణా సదుపాయాల లోటుపై సమావేశంలో చర్చించారు. 40 లక్షల చేప పిల్లల అవసరానికి ప్రస్తుతం 15 లక్షలే ఉత్పత్తి అవుతున్నట్లు గుర్తించారు. ఒక్కో పెంపక కాలువలో వెయ్యి కిలోల వరకు ఉత్పత్తికి అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతం 250 కిలోలకే పరిమితమవుతోందని పేర్కొన్నారు. ఈ లోటును అధిగమించేందుకు చిన్న హ్యాచరీలు, దాణా తయారీ కేంద్రాలు, శీతలీకరణ వాహనాలు, కోల్డ్ స్టోరేజీలు, చేపల వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలను అభివృద్ధి చేయాలని లిఖి సూచించారు.
మహిళల భాగస్వామ్యం, పర్యావరణ పర్యాటకం, చేపల వ్యర్థాల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్ల సమీపంలో కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. మున్సియారిలో మహిళా ట్రౌట్ రైతులతో ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ సహకారంతో ప్రయోగాత్మక ప్రాజెక్టు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. స్టార్టప్‌లు, పారిశ్రామికవేత్తల భాగస్వామ్యాన్ని పెంచాలని కోరారు.
అధిక దాణా ఖర్చుల నేపథ్యంలో ఐటీబీపీకి సరఫరా చేసే ట్రౌట్ చేపల ధరలను సవరించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. శిక్షణ, సాంకేతిక సహకారం అవసరమని తెలిపారు. చేపలతో తయారుచేసే ఫిష్‌బాల్స్, ఫిష్‌ఫింగర్స్ వంటి ఉత్పత్తుల విక్రయాల ద్వారా రోజుకు సుమారు రూ.ఐదు వేల ఆదాయం పొందుతున్నట్లు మత్స్య రైతు రేఖా జోషి వివరించారు. పరిశోధన సంస్థలు, ప్రభుత్వ శాఖలు, సహకార సంఘాలు, ఆర్థిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే శీతల జలాల మత్స్య సాగును అధిక విలువ కలిగిన వాణిజ్య రంగంగా తీర్చిదిద్దవచ్చని లిఖి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర పథకాల సమన్వయంతో గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేసి, ఎగుమతి అవకాశాలను విస్తరించాలని పిలుపునిచ్చారు.

## తాగునీరు, విద్యుత్ కొరత రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించుకోవాలి
## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19::**
ఎల్-నినో ప్రభావంతో తాగునీరు, విద్యుత్ కొరత రాకుండా జిల్లా, మండల స్థాయిలోనూ ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. ఎల్-నినో నేపథ్యంలో రాష్ట్రం లోని ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులతో సోమవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, ఇప్పటికీ ఎల్ నినో ప్రభావంతో ఏర్పడనున్న తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవడానికి రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖల వారీగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించి ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని, ఇదే విరంగా సూక్ష్మ స్థాయిలోనూతగు రూపొందించుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ వ్యవసాయానికి, గృహోపయోగ అవసరాలకు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏవిధమైన పవర్ కట్ విధించడంలేదని అన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో పరిశ్రమల యాజమాన్యాలు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని ఇప్పటికే ఆదేశాలు జారీచేశామన్నారు. పగటి పూట అత్యవసర పరిస్థితుల్లో మాత్రం 25 డిగ్రీల పరిమితిలో ఏ. సి లను వాడాలని, సాయంత్రం ఆరు గంటల తర్వాత ఏ.సీ ల వాడకం పూర్తిగా తగ్గించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని థర్మల్ స్టేషన్లలో గరిష్ట స్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, యాదాద్రి థర్మల్ కేంద్రంలో గరిష్ట స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని చేయడానికి ఈ కేంద్రానికి ప్రత్యేకంగా కేటాయించిన 5 గురు స్పెషల్ అధికారులు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎల్-నినో ప్రభావాన్ని తెలియచేసేందుకు త్వరలో అఖిల పక్ష సమావేశం జరుగుతుందని , అదేవిధంగా క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం కూడా ఉంటుందని సి.ఎస్ తెలిపారు.
వ్యవసాయ అవసరాలకు స్థానికంగా ఉండే నీటి వనరులనుండిఅక్రమంగాప్రత్యేకంగా మోటార్లద్వారా నీటిని తోడుతున్నారని, దీనిద్వారా, అధిక లోడ్ పడి స్థానికంగా ట్రాన్స్ ఫార్మర్లు కాలి పోతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు వివరించారు. మంజీరా, సింగూరు ద్వారా నీటి సరఫరా లేనందున, ఈ జలాశయాలనుండి వచ్చే 110 ఎం. జి. డి ల నీటిని, ప్రత్యామ్నాయ మార్గాలైన మిషన్ భగీరథ నుండి 60 ఎం. జి. డీ లను, కృష్ణా ఇతర సోర్సులా ద్వారా నీటిని తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో, కేవలం తాగునీటి అవసరాలకుమాత్రమే నిబంధనలను అనుసరించి బోరు బావుల తవ్వకానికి అనుమతించాలని, నిర్మాణ ఇతర పనులకు మాత్రం కొత్తగా బోరుబావుల తవ్వకానికి అనుమతించవద్దని, కేవలం తాగునీటి అవసరాలకు ప్రస్తుతం ఉన్న బోరుబావులను మరింత లోతుగా తవ్వడానికి అనుమతిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. నగరంలో నల్లాలకు అక్రమంగా మోటార్లను బిగించి పెద్ద ఎత్తున నీటిని తోడే విధానంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, హైడ్రా తదితర ఏజెన్సీ లతో కలసి అక్రమ నీటి మోటార్లను ఏరివేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నవంబర్ ఒకటవ తేదీనుండి హైదరాబాద్ నగరంలో నిర్మాణ పనులకు ఎస్.టి.పి ల ద్వారా వచ్చే ట్రీట్మెంట్ వాటర్ ను గ్రీన్ ట్యాంకర్ల ద్వారా అందచేయనున్నట్టు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలో భూ గర్భ జలాల మట్టం గణనీయంగా పడిపోతున్నందున, తాగునీటికి ఏవిధమైన సమస్య లేకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నామని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అన్నారు. నల్గొండ జిల్లాలో ఉపాధి హామీ పనులను మరింత ముమ్మరంగా చేస్తున్నామని ప్రత్యేక కార్యదర్శి హరిచందన తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వచ్చే జూన్ మాసం వరకు తాగు నీటి సమస్య లేదని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీ.డి.ఎక్కా అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో పశు గ్రాసం కొరత రాకుండా ముందస్తు ప్రణాళికను రూపోంచి అమలు చేస్తున్నామని కార్యదర్శి ఇలంబర్తి చెప్పారు. మహబూబ్ బాద్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు జూన్ వరకు తాగు నీరు అందించాలంటే పాలేరు రిజర్వాయర్ లో నాలుగు టీ.ఎం.సి ల జలాలు కావాలని, ప్రస్తుతం ఈ జలాశయంలో రెండు టీ.ఎం.సి ల జలాలే ఉన్నాయని ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, మున్సిపల్ శాఖ కార్యదర్శి టీ. కె. శ్రీదేవి, నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సి.ఎం.డి వరుణ్ రెడ్డి, ఎస్. పి .డీ. సీ.ఎల్ సి.ఎం.డి జితేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్,అక్టోబర్,19. యువ శక్తి ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
బన్సీలాల్ పేట్, సికింద్రాబాద్ యువ శక్తి ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు రంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఇందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎలకొండ శ్రీనివాస్ ముదిరాజ్ శ్రీనివాస్ ముదిరాజ్,లి, విజయ్ కుమార్, రామ్ మోహన్, టీ. శ్రీనివాస్, మొగులయ్య, శ్రీనివాస్, సాయిబాబా, చింటూ, లక్ష్మీనారాయణ, నవీన్, రవీందర్, జనార్దన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు నుంచి తప్పించుకునేందుకు...నెంబర్ ప్లేట్ల టాంపరింగ్..







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
వాహనాల నెంబరు ప్లేట్లను ఉద్దేశ్యపూర్వకంగా టాంపరింగ్ చేస్తు నగర రోడ్ల పై తిరుగుతున్న వాహనదారులపై హైదరాబాద్ పోలీసులు కొరడా ఝుళిపించారు. గత 8 నెలలు గా హైదరాబాద్ పోలీసులు సరిగా నెంబరు ప్లేటు లేకుండా, నెంబరు ప్లేట్ల అక్షరాల ను తొలగించడం, ఇతరుల వాహనాల నెంబరును పెట్టుకుని తిరగడం వంటి అంశాలను సీరియస్ గా తీసుకుని స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు మొత్తం 100 మంది వాహనాదారులు పోలీసులకు దొరికారు. ఈ వాహనదారులపై పోలీసులు క్రిమినల్ కేసులను నమోదు చేశారు. ఇలా నెంబరు ప్లేట్లను టాంపరింగ్ చేసిన వాహనదారులు పలు నేరాలకు సంబంధించిన కేసులలో కూడా ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో పోలీసులు నెంబరు ప్లేట్లను సరిగా పెట్టుకోకుండా తిరిగే వారి పై చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. మోటర్ వెహికిల్ యాక్ట్ తో పాటు, ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ప్రతి వాహనదారుడు నెంబరు ప్లేటును ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నారు. నెంబరు ప్లేట్ల పై ఏలాంటి రాతలు కూడా ఉండొద్దని స్పష్టం చేస్తున్నారు.

## 21న పోలీసు అమరవీరుల దినోత్సవం

**గుంటూరు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
పోలీసు అమరవీరుల దినోత్సవం ఈ నెల 21వ తేదీన జరగనుంది. మంగళగిరి 6వ ఏపిఎస్పీ బెటాలియన్ మైదానంలో నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ సోమవారం తనిఖీ చేశారు. అతిథులు, పోలీసు అమరవీరుల కుటుంబాలు పాల్గొననున్నాయి. అవసరమగు వేదిక, కూర్చునే సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య శిబిరాలు, తాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు ఉండాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశాలు ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.టి.వి రవి కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మక్కెన పద్మావతి, పోలీసు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కాలుష్యంలేని దీపావళి జరుపుకుందాం - కలెక్టర్ సాయికాంత్ వర్మ



**గుంటూరు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
దీపావళి టపాసుల విక్రయాల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, టపాసుల విక్రయాలకు సురక్షితమైన మైదానాలను గుర్తించాలని సూచించారు. అనుమతులకు మించి టపాసుల నిల్వలు ఉంచరాదని, అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలందరూ కాలుష్యంలేని దీపావళిని జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. టపాసుల వల్ల వాయు, శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మాట్లాడుతూ, టపాసుల విక్రయ కేంద్రాల వద్ద విద్యుత్ వైరింగ్ సురక్షితంగా ఉండేలా చూడాలని, అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో వేగం పెంచాలి

**ఆర్థిక సంస్కరణలు, వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై ప్రత్యేక దృష్టి**
**-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడానికి వేగం పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. కేటాయింపులకు అనుగుణంగా నిధుల వ్యయాన్ని వేగవంతం చేయడంతోపాటు, నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఆర్థిక శాఖలో సంస్కరణలు, ఆదాయ వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ ప్రోగ్రెస్ సబ్‌ప్లాన్ అమలు, శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, రాష్ట్ర ఆర్థిక నిర్వహణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. కేటాయించిన నిధులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఖర్చయ్యేలా సంబంధిత శాఖలు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం కేటాయించిన నిధుల వినియోగంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులు ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సమర్థవంతంగా ఉపయోగపడేలా శాఖలవారీగా వ్యయ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. చట్ట నిబంధనలు, బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా సాధారణ పద్దుల తరహాలోనే ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక పద్దుల కింద కేటాయించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. నిధుల ఖర్చులో ఉన్నఅంతరాలనుగుర్తించి,వాటినిఅధిగమించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలతో ఆర్థిక శాఖ అధికారులు ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించి, ఖర్చుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు ముందుగా ఖర్చులో ఎక్కువ గ్యాప్ ఉన్న మొదటి ఐదు శాఖలు వ్యవసాయం, వైద్యం, ఇంధనం, పురపాలక, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమం, పరిశ్రమలు, గిరిజన సంక్షేమ, తరువాత క్రమంలో ఇతర శాఖల కార్యదర్శులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖలకు కేటాయించిన నిధులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, మిగిలిన నిధుల వినియోగానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించి, నివేదిక రూపొందించాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో ఆదాయ వనరుల పెంపు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతోపాటు, అదనపు ఆదాయ మార్గాలను గుర్తించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ, వ్యయ నియంత్రణ, నిధుల సద్వినియోగం, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక వనరుల లభ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆర్థిక శాఖలో అమలు చేస్తున్న సంస్కరణలు, ప్రభుత్వ ఆదాయ వనరుల సమీకరణకు చేపడుతున్న చర్యలు, రుణాల పునర్వ్యవస్థీకరణపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ దీర్ఘకాలిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు.

నిపుణుల సలహాలతో మెరుగైన ఆర్థిక నిర్వహణ

ఆర్థిక నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించేందుకు అనుభవజ్ఞులైన కన్సల్టెంట్లు, ఆర్థిక రంగ నిపుణుల సేవలను వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. నిపుణుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులు, నిధుల వ్యయం, అభివృద్ధి కార్యక్రమాల అమలు మధ్య సమన్వయం ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. సంక్షేమానికి కేటాయించిన నిధులు అర్హులైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా వినియోగం కావడంతోపాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, అభివృద్ధి లక్ష్యాల సాధనకు సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ అవసరమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫైనాన్స్, ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ సిక్తా పట్నాయక్‌తో పాటు ఇతర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాంలి
## చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ.. ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాల అమలు ఆగదు**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరంతరాయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**
**పాలేరు నియోజకవర్గం కూసుమంచిలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**







**ఖమ్మం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
తెలంగాణలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని, చివరి అర్హుడైన లబ్ధిదారుడికి కూడా న్యాయం జరిగే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

దసరా పండుగను పురస్కరించుకొని తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం కూసుమంచి మండలానికి చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఆకర్షణీయమైన ప్రకటనలు, ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వాల తరహాలో కాకుండా, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ విధానమని తెలిపారు.

**రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం**

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇళు ్ల, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. నగరంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాల్లో నివసించే అర్హులైన పేద కుటుంబాలకు కూడా విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తున్నామని వివరించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.30 లక్షల నుంచి 2.40 లక్షల వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఆర్థికపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయబోదని మంత్రి స్పష్టం చేశారు. మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఎన్ని విడతలు అవసరమైనా పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, మంజూరులో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పేదరికమే ప్రామాణికంగా అర్హులను గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం**

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల ద్వారా పేదలు, రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, హౌసింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులతో జగిత్యాల నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి అందరికీ దసరా శుభాకాంక్షలు – ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





జగిత్యాలని జిల్లా త్రినేట్ న్యూస్, అక్టోబర్ 19:
జగిత్యాల పట్టణంలో శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివిధ దుర్గామాత మండపాలను సందర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ అందరికీ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ దుర్గామాత ఆశీస్సులతో జగిత్యాల నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, రైతులకు మంచి దిగుబడులు లభించాలని కోరారు.
ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్లినో ప్రభావం త్వరగా తొలగిపోయి, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు.
దుర్గామాత కృపతో జగిత్యాల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది మరింత సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి పండుగ: ఆ రోజు చేయకూడని పనులు ఇవే!

త్రినేట్ న్యూస్, అక్టోబర్ 19:
విజయదశమి పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే ఈ పండుగ రోజున, కొన్ని పద్ధతులను పాటించాలని పండితులు సూచిస్తున్నారు. ఈ రోజున మాంసాహారం, మద్యం, ధూమపానానికి దూరంగా ఉండటం, మూగజీవులను హింసించకపోవడం, ఇతరులతో గొడవలకు దూరంగా ఉండటం మంచిదని చెబుతున్నారు. అలాగే ఆయుధ పూజను నిర్వహించి, ఇతరులకు సూది, ఉప్పు, చక్కెర... వంటివి అందించే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఈ వార్త తెలియజేస్తోంది.



## వైసీపీ నేతలపై పోలీసుల లాఠీచార్జ్



త్రినేట్ న్యూస్, అక్టోబర్ 19:
ప్రకాశం జిల్లా ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నామినేషన్ పరిశీలన కోసం వెళు_న్న వైసీపీ చైర్మన్ అభ్యర్థి పోరెడ్డి నరసింహారెడ్డి పత్రాలను టీడీపీ కార్యకర్తలు లాక్కున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో జరిగిన ఘర్షణలో పోలీసులు లాఠీచార్జ్ చేయగా, ఒక వైసీపీ కార్యకర్త కంటికి గాయమైంది. నిరసనగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి కార్యాలయం ముందు బైఠాయించారు. అక్కడ భారీగా వైసీపీ కార్యకర్తలు మోహరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## కుప్పంలో ఉద్రిక్తత.. టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య తోపులాట

త్రినేట్ న్యూస్, అక్టోబర్ 19:
చిత్తూరు జిల్లాలోని కుప్పం మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నామినేషన్లు దాఖలు చేసేందుకు వస్తున్న అభ్యర్థులను టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో, టీడీపీ, వైయస్సార్‌సీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ గొడవలో ముగ్గురు టీడీపీ నేతలు, ఇద్దరు వైయస్సార్‌సీపీ వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. పరిస్థితి విషమించడంతో వెంటనే పోలీసులు రంగప్రవేశం చేసి, రెండు వర్గాలను చెదరగొట్టి పరిస్థితులను



అదుపులోకి తీసుకువచ్చారు

## అంతరిక్షంలోకి వెళ్లిన తొలి పిల్లి గురించిన చరిత్రాత్మక విశేషాలు



త్రినేట్ న్యూస్, అక్టోబర్ 19:
అంతరిక్ష పరిశోధనలలో భాగంగా 1963 అక్టోబర్ 18న ఫ్రాన్స్ శాస్త్రవేత్తలు 'ఫెలిసెట్' అనే పిల్లిని అంతరిక్షంలోకి విజయవంతంగా పంపారు. వెరోనిక్ రాకెట్ ద్వారా దాదాపు 157 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకున్న ఈ పిల్లి, కేవలం 13 నిమిషాల అంతరిక్ష ప్రయాణం ముగిసిన తర్వాత భూమికి సురక్షితంగా తిరిగి చేరుకుంది. అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రయాణించి వెళ్లిన మొట్టమొదటి పిల్లిగా ఇది చరిత్ర సృష్టించింది. మానవులు అంతరిక్ష యానాలు చేపట్టడానికి ముందస్తుగా జంతువులపై ప్రయోగాలు నిర్వహించిన కాలంలో, ఫెలిసెట్ చేపట్టిన ఈ అంతరిక్ష ప్రయాణం అంతరిక్ష వాతావరణ పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకోవడంలో అత్యంత కీలకమైన మైలురాయిగా నిలిచింది.

## న్యూజిలాండ్ పర్యటన నేపథ్యంలో టీమిండియా బౌలింగ్ విభాగంపై నెలకొన్న ఆందోళనలు

త్రినేట్ న్యూస్, అక్టోబర్ 19:
వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ రెండు రెండుతో సమంగా ముగిసింది. ఆ తర్వాత అక్టోబర్ 22న ప్రారంభం కానున్న న్యూజిలాండ్ పర్యటనకు టీమిండియా ప్రస్తుతం సర్వసద్ధం అవుతోంది. అయితే ఈ కీలక పర్యటనకు వెళ్లే ముందు జట్టులో పేస్ బౌలింగ్‌లో నాణ్యమైన ప్రత్యామ్నాయాల కొరత తీవ్రంగా వేధిస్తుండగా, లోయర్ ఆర్డర్‌లో మ్యాచ్‌ను ముగించే ఫినిషర్ పాత్ర మరియు మిడిలార్డర్ సవాళ్లు ప్రధాన సమస్యలుగా మారాయి. గతంలో జరిగిన రెండు మరియు నాల్గవ టీ20 మ్యాచ్‌లలో బౌలింగ్ విభాగం వైఫల్యాలను కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ స్వయంగా అంగీకరించారు. ప్రధానంగా మయాంక్ యాదవ్, శివమ్ దూబే, అలాగే నితీశ్




కుమార్ రెడ్డిల ప్రదర్శనలపై జట్టు యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

## ఆలూరులో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు, నాయకులు అధికారులకు సహకరించాలి: జి. సునీత

( కర్నూలు జిల్లా ఇంచార్జ్ ) త్రినేట్ న్యూస్, అక్టోబర్ 19:
ఆలూరు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటిస్తూ ఎన్నికల నిర్వహణకు సహకరించాలని ఎన్నికల ప్రవర్తనా నియమావళి అధికారి జి. సునీత సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైనవని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల ఎంపిక ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారికి మద్దతు తెలిపే నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలను తెలుసుకొని వాటికి అనుగుణంగా తమ ప్రచార కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.
ఎన్నికల ప్రచార సమయంలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే చర్యలకు పాల్పడకూడదని, ప్రచార కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు సంబంధిత నిబంధనలు, అనుమతులను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పరస్పర గౌరవంతో వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలను ప్రలోభాలకు గురిచేసే చర్యలు, ఓటర్ల స్వేచ్ఛకు భంగం కలిగించే విధానాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.
అలాగే ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు జారీ చేసే సూచనలు, ఆదేశాలను అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు గమనించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అనుకూల వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు . అభ్యర్థులు తమ ప్రచారాన్ని నిబంధనలకు లోబడి నిర్వహించుకోవడంతోపాటు ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలన్నారు. రాజకీయ పార్టీలు నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరిస్తూ అధికార యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించడం ఒక్క అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ఎన్నికల్లో పాల్గొనే ప్రతి అభ్యర్థి నాయకుడు కార్యకర్తలతో పాటు ప్రజలందరికీ బాధ్యత ఉందని ఎన్నికల ప్రవర్తన నియమావళి అధికారి జి సునీత పేర్కొన్నారు. అందరూ నియమ నిబంధనలను గౌరవించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆమె తెలిపారు.

## చిప్పగిరి జెడ్పీటీసీ అభ్యర్థిగా శ్రీమతి జ్యోతి. ఎంపీపీ అభ్యర్థిగా కొలిమి సర్వర్ ఖాన్. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ప్రకటించిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి.

( కర్నూలు జిల్లా ఇంచార్జ్ ) త్రినేట్ న్యూస్, అక్టోబర్ 19:
ఆలూరు నియోజకవర్గం పరిధిలోని చిప్పగిరి మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహాలపై దృష్టి సాధించింది ఇందులో భాగంగా చిప్పగిరి మండల జెడ్పీటీసీ అభ్యర్థిగా శ్రీమతి జ్యోతిని, ఎంపీపీ అభ్యర్థిగా కొలిమి సర్వర్ ఖాన్‌ను ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ప్రకటించి మాట్లాడుతూ . ఈ ప్రకటనతో చిప్పగిరి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయంగా ఆసక్తి నెలకొంది.
రాబోయే ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికకు ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే విరుపాక్షిఈ నిర్ణయం తీసుకున్నారు. మండలంలో పార్టీ విజయావకాశాలను మెరుగుపరచడం, నాయకులు, కార్యకర్తలను ఎన్నికలకు సన్నద్ధం చేయడం, గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవడం వంటి అంశాలు స్థానిక ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి. జెడ్పీటీసీ అభ్యర్థిగా శ్రీమతి జ్యోతినిప్రకటించడంతోఆమెకు పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారం అందించడం ద్వారా ఎన్నికల్లో బలంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఎంపీపీ అభ్యర్థిగా కొలిమి సర్వర్ ఖాన్‌ను





ప్రకటించడం ద్వారా మండల పరిషత్ ఎన్నికలపై పార్టీ తన దృష్టిని కేంద్రీకరించింది. ఈ రెండు పదవులకు సంబంధించిన ఎన్నికలు మండల రాజకీయాల్లో ప్రాధాన్యత కలిగినవిగా ఉండటంతో అభ్యర్థుల ప్రకటనకు ప్రాముఖ్యత ఏర్పడింది.

**పార్టీ విజయమే లక్ష్యంగా సమష్టి కృషి**

స్థానికసంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరం. గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రజలకు అందుబాటులో ఉండడం,పార్టీ విధానాలను ప్రజలలోకి తీసుకోవడం ఎన్నికల సమయంలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. అభ్యర్థులకు పార్టీ శ్రేణులకు అండగా నిలచి ఐక్యమత్యంతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం ద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సి ఉంటుందన్నారు. చిప్పగిరి మండలం ని వివిధ గ్రామాలలో పార్టీ నాయకుల కార్యకర్తలమధ్యసమన్వయంపెంపొందించుకోవ డం, ఎన్నికలకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగడం అభ్యర్థులకు ముఖ్యమైన అంశాలుగా నిలువ నున్నాయి అన్నారు. అభ్యర్థులకు పార్టీ శ్రేణులకు అండగా నిలిచి ఐక్యమత్యంతో ఎన్నికలలో పాల్గొనడం ద్వారా పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కావున ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి నాయకుడు కార్యకర్త ఒక సైనికుడు నా ముందుకు వెళ్లి వైసిపి అభ్యర్థులను గెలిపించి మన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వవలసిన బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## లలితా పరమేశ్వరి ఆరాధన (శ్రీవిద్య) అనేది ' గూఢవిద్య"గూఢ గుల్ఫా" అనే నామానికి అర్థం తెలుసుకుందాం






రాయికల్ త్రినేట్ న్యూస్, అక్టోబర్ 19:
శ్రీ లలిత రహస్య సహస్ర నామాల్లోని 'గూఢగుల్ఫా' అనే 42 వ నామం అత్యంత నిగూఢమైనది బాహ్యంగా ఇది అమ్మవారి మడమల సౌందర్యాన్ని వర్ణిస్తున్నట్లు ఉన్నా, దీని వెనుక లోతైన ఆధ్యాత్మిక, జ్ఞాన రహస్యాలు దాగి ఉన్నాయి. "గూఢ "అంటే దాచబడిన, రహస్యమైన, బయటకు కనిపించని.
"గుల్ఫా అంటే మడమలు" ఎముకలు బయటకు కనిపించకుండా, మాంసంతో నిండి అత్యంత మృదువుగా, అందంగా ఉన్న మడమలు కలది అని అర్థం. లలితా పరమేశ్వరి ఆరాధన (శ్రీవిద్య) అనేది ' గూఢవిద్య '. దీనిని అందరికీ ప్రదర్శించకూడదు. " గూఢ గుల్ఫా" అంటే అమ్మవారి తత్త్వం అందరికీ సులభంగా అర్థం కాదు. కేవలం అంతర్ముఖులైన సాధకులకు మాత్రమే ఆమె పాదాల చెంత ఉండే ఈ రహస్య జ్ఞానం లభిస్తుంది.
శరీరానికి మడమలు ఎలాగైతే ఆధారాన్ని ఇస్తాయో, సృష్టికి అమ్మవారి శక్తి అలా ఆధారం. కానీ ఆ శక్తి బయటకు కనిపించదు (గూఢము). విశ్వాన్ని నడిపించే పరమాత్మ శక్తి అంతర్లీనంగా ఉంటుందని ఇది సూచిస్తుంది.
పూర్వం శిష్యులు గురువుల పాదాల చెంత కూర్చుని విద్యను అభ్యసించేవారు. ' గుల్ఫా' అనేది పాదాల సమీపంలో ఉంటుంది. అమ్మవారి పాదాలను ఆశ్రయించిన వారికి అమ్మ తన రహస్యాలను (గూఢములను) వెల్లడిస్తుందని దీని భావం. శరీరంలో మడమ భాగంలో ఎముకలు బయటకు పొడుచుకు వచ్చినట్లు కనిపిస్తే అది 'కఠినత్వానికి' గుర్తు. అమ్మవారిలో అవి కనిపించకపోవడం ఆమె 'సౌమ్యతకు', 'కరుణకు'నిదర్శనం. జ్ఞాని అయిన వాడు తన పాండిత్యాన్ని బయటకు ప్రదర్శించి ఇతరులను భయపెట్టకూడదు; అతడి జ్ఞానం అమ్మవారి మడమల వలె నిగూఢంగా, ప్రయోజనకరంగా ఉండాలని ఇది బోధిస్తోంది.
ఈ ప్రపంచం అంతా బయటకు కనిపిస్తున్నా, దానిని నడిపించే సూత్రాలు రహస్యంగా ఉంటాయి. ఒక విత్తనంలో వృక్షం ఎలాగైతే ' గూఢము'గా ఉంటుందో, పరమాత్మ చైతన్యం ఈ ప్రకృతిలో అలా నిక్షిప్తమై ఉందని ఈ నామం మనకు జ్ఞానోదయం కలిగిస్తుంది.
బాహ్య సౌందర్యం కంటే అంతర్గత పవిత్రత ముఖ్యం. ఎముకలు (కఠినత్వం) కనిపించకుండా ఉండటం అనేది 'ప్రకృతి' యొక్క పరిపూర్ణతకు గుర్తు.
మానవ శరీర బరువును సమతుల్యం చేయడంలో మడమల పాత్ర కీలకం. మానసిక దృక్పథంతో చూస్తే, ఒక మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా (కిరీటం వంటి స్థితి), అతడి పునాది (మడమలు) స్థిరంగా, బలంగా ఉండాలి.
కీళ్లు దెబ్బతినకుండా కండరాలు ఎలాగైతే రక్షిస్తాయో, మనలోని సద్గుణాలు మన వ్యక్తిత్వాన్ని అలా రక్షించాలని ఇది సూచిస్తుంది.
ఈ నామం ద్వారా తల్లి మనకు ఇచ్చే గొప్ప సందేశం తెలుసుకుందాము.
భక్తిని ప్రదర్శించకు. నీ పూజలు, నీ జపాలు, నీ దానధర్మాలు ' గూఢము ' గా ఉండాలి. ప్రదర్శన కోసం చేసే భక్తి కంటే, రహస్యంగా చేసే ఆరాధన కే ఫలితం ఎక్కువ.
నీవు మృదువుగా ఉండు. నీ మాటలలో, చేతలలో కఠినత్వం ఉండకూడదు. అందరినీ కరుణతో ఆదరించే గుణాన్ని అలవర్చుకో.
నీ మూలాలను మరవకు. నీ ప్రగతికి కారణమైన మూలాలను రహస్యంగా భద్రపరుచుకో. పునాది బలంగా ఉన్నప్పుడే జీవితం స్థిరంగా ఉంటుంది.
అమ్మవారు తన ' గూఢ గుల్ఫా' స్వరూపం ద్వారా "నీ శక్తిని బాహ్య ప్రదర్శనకు కాకుండా, అంతర్గత వికాసానికి ఉపయోగించు" అని మనకు మార్గనిర్దేశం చేస్తున్నారని సామాజిక వేత్త ఆధ్యాత్మిక వ్యక్తిగా దైవచింతన సనాతన ధర్మ పరిరక్షకులుగా ఆడెపు సంగీత రాజమౌళి ఒక ప్రకటనలో తెలిపారు

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

మంగళవారం , అక్టోబర్,20, 2026

www.trinetnews.com

# కృత్రిమ మేధస్సు సాంకేతికతతో రొమ్ము క్యాన్సర్ ముప్పును ఐదేళ్ల ముందే గుర్తించే దిశగా కీలక అడుగు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**



వైద్య రంగంలో రోజురోజుకూ వస్తున్న విప్లవాత్మక మార్పులు మరియు ఆధునిక సాంకేతిక పురోగతిలో భాగంగా, మానవాళికి ఎంతో మేలు చేసే మరో అద్భుతమైన ఆవిష్కరణ రూపుదిద్దుకుంటోంది. కృత్రిమ మేధస్సు సాంకేతికతను ఉపయోగించి మహిళల్లో ప్రాణాంతకంగా మారే రొమ్ము క్యాన్సర్ ముప్పును ఏకంగా ఐదు సంవత్సరాల ముందే ముందస్తుగా గుర్తించేందుకు సంబంధించిన పరిశోధనలు ప్రస్తుతం అత్యంత ముమ్మరంగా సాగుతున్నాయి. సాధారణంగా నిర్వహించే మామోగ్రఫీ పరీక్షల్లో సాధారణ కంటికి ఏమాత్రం కనిపించని అత్యంత సూక్ష్మమైన మార్పులు మరియు తేడాలను కూడా ఈ అతధునిక సాంకేతిక వ్యవస్థ విశ్లేషించగలదు. ఈ ప్రత్యేకమైన అల్గారిథమ్‌ల సాయంతో భవిష్యత్తులో తలెత్తే తీవ్రమైన ముప్పులను మరియు ప్రమాదాలను ముందుగానే కచ్చితంగా అంచనా వేయడానికి వీలవుతుంది. ఈ రకమైన ప్రాణాంతక వ్యాధులను ప్రాథమిక దశలోనే లేదా ముందస్తుగా గుర్తించడం ద్వారా రోగులకు అందించే వైద్య చికిత్స ప్రక్రియ మరింత సులభతరమవుతుంది. తద్వారా రోగులకు సంభవించే ప్రాణాపాయ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకునే అవకాశాలు భవిష్యత్తులో మరింత ఎక్కువగా పెరుగుతాయని వైద్య నిపుణులు భావిస్తున్నారు.

# దాచేపల్లి నగర పంచాయతీలో కూటమి ఏకగ్రీవం!



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**

పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికలకు సంబంధించి మొత్తం మూడు నామినేషన్లు దాఖలు కాగా, నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొప్పుల రవికుమార్‌తో పాటు మరొక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. కేవలం తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థి తంగెళ్ల శ్రీనివాసరావు నామినేషన్ మాత్రమే అధికారికంగా ఆమోదం పొందింది. దీంతో దాచేపల్లి నగర పంచాయతీ కూడా కూటమి ఖాతాలోకి చేరనుంది.

# చిన్నారుల ఆహారంలో చక్కెర కట్టడికి భారత ఆహార భద్రతా ప్రమాపాల ప్రాధికార సంస్థ కీలక ఆంక్షలు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**



ఆరు నెలల లోపు వయసు ఉన్న శిశువుల ఆహార ఉత్పత్తులలో సుక్రోజ్ మరియు ఫ్రక్టోజ్ వంటి చక్కెరలను కలపడంపై కఠినమైన ఆంక్షలు విధించేందుకు భారత ఆహార భద్రతా ప్రమాపాల ప్రాధికార సంస్థ ఒక సమగ్ర ముసాయిదాను సిద్ధం చేసి ప్రవేశపెట్టింది. ఈ కీలక ప్రతిపాదనకు సంబంధించిన గెజిట్ అక్టోబర్ 16, 2026 నాడే అధికారికంగా ప్రచురితం కాగా, దీనిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అక్టోబర్ 17న దేశవ్యాప్తంగా అధికారికంగా ప్రకటించింది. చిన్న వయసులోనే పిల్లలు ఊబకాయం బారిన పడకుండా కాపాడటంతో పాటు, వారిలో తలెత్తే వివిధ జీవక్రియ సమస్యలను సమర్థవంతంగా తగ్గించడమే ఈ నూతన నిబంధన వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. ఈ నిర్ణయం అమల్లోకి వచ్చిన తర్వాత, అన్ని ఆహార తయారీ సంస్థలు ఇకపై ఎటువంటి అదనపు చక్కెరలు కలపకుండానే శిశువుల ఆహార ఉత్పత్తులను తయారు చేయవలసి ఉంటుంది.

# హైకోర్టులో వైసీపీకి బిగ్ షాక్.. పారామిలటరీ బలగాల కోసం వేసిన పిటిషన్ కొట్టివేత




**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**

ఆంధ్రప్రదేశ్‌లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి హైకోర్టులో మరోసారి చుక్కెదురైంది. ఎన్నికల నిర్వహణలో భద్రత నిమిత్తం పారామిలటరీ బలగాలను కేటాయించాల్సిందిగా కోరుతూ వైఎస్సార్‌సీపీ దాఖలు చేసిన పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ అధికారికంగా కొట్టివేసింది.

?ఈ న్యాయపోరాటానికి సంబంధించి వివరాలు పరిశీలిస్తే, ముందుగా ఈ అంశంపై వైకాపా నేతలు సింగిల్ జడ్జి బెంచ్‌ను ఆశ్రయించగా, అక్కడ పిటిషన్ తిరస్కరణకు గురైంది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుతో సంతృప్తి చెంద పార్టీ వర్గాలు, ఆ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేశాయి. అయితే అక్కడ కూడా పార్టీకి నిరాశే ఎదురైంది, డివిజన్ బెంచ్ కూడా పిటిషన్‌ను తోసిపుచ్చడంతో వైయస్సార్‌సీపీకి అనుకూల తీర్పు లభించలేదు.

# తిరుమలలో అత్యంత వైభవంగా కన్నుల పండువగా శ్రీవారి స్వర్ణరథోత్సవం

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**



కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారి పవిత్రమైన నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఎనిమిదో రోజు వేడుకల్లో భాగంగా శ్రీవారి స్వర్ణ రథోత్సవం అత్యంత కన్నుల పండువగా, నేత్రపర్వంగా జరిగింది. శ్రీదేవి మరియు భూదేవి సమేతంగా కొలువైన శ్రీ మలయప్పస్వామివారు దివ్యమైన బంగారు రథంపై అధిరోహించి తిరుమల మాడ వీధులలో అశేష భక్తజన సందోహం మధ్య విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. నూటొక్క మార్మోగే గోవింద నామస్మరణలు, వేద పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ అద్భుతమైన దివ్య వేడుకను ప్రత్యక్షంగా తిలకించి భక్తులు తరించి తన్మయత్వం చెందారు.

# దుబాయ్ లో ఐపీఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**జగిత్యాలజిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**








దుబాయ్ ఇండియన్ పీపుల్స్ ఫోరం తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వరుసగా ఐదో సంవత్సరం బతుకమ్మ పండుగ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రవాస తెలంగాణ ఆడబిడ్డలసమక్షంలోఉత్సాహభరితంగాజరుపుకున్నారు. ఈ వేడుకలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ , ఐపీఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు రాకేష్ బౌరా , ఐపీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ సింగ్ , ఐపీఎఫ్ జాతీయ సంయుక్త కార్యదర్శి కుంబల మహేందర్ రెడ్డి,ఎన్ఆర్ఐ కో-కన్వీనర్ శ్రీ అభినవ్ భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొని వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు.తెలంగాణ ఆడబిడ్డలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు మరియు జానపద గీతాలతో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రవాస గడ్డపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా ఈ కార్యక్రమం సాగింది.తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను విదేశాల్లోనూ ఘనంగా నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ, గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న భారతీయ కార్మికులకు, ముఖ్యంగా తెలంగాణ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం పట్ల తనకున్న నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు.ఐపీఎఫ్ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న బతుకమ్మ వేడుకలు, ఐదో సంవత్సరంలోనూవిజయవంతంగానిర్వహించబడటం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

భవిష్యత్తులోనూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు ప్రవాస భారతీయుల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలకు ఐపీఎఫ్ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ముఖ్య అతిథులకు, మహిళలకు, ఐపీఎఫ్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు, వివిధ సంస్థల ప్రతినిధులకు మరియు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఐపీఎఫ్ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

దుబాయ్ లో ఉన్న తెలుగు వారికి బతుకమ్మ పండుగ దసరా పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన సౌదీ అరేబియా రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ తెలిపారు

# జగిత్యాల్లో సద్దుల బతుకమ్మనుఎత్తు కొని వేడుకల్లో పాల్గొన్నా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





**జగిత్యాలజిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**

జగిత్యాల పట్టణం 40వ వార్డు అంగడి బజార్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై రంగురంగులపూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ సంబురాలు చేసుకున్నారు.తెలంగాణసంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు అంగడి బజార్‌లో సందడిగా సాగాయి. అనంతరం అడువాల జ్యోతి లక్ష్మణ్ మహిళలతో కలిసి చింతకుంట చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైతాపూర్ శ్రీ గిరి గుట్ట పై అంగరంగ వైభవంగా దేవి నవరాత్రులు. .9వ రోజు శ్రీ మహిషాసుర మర్దిని అవతారం







**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం మహితాపూర్‌గ్రామంలోశ్రీగిరిగుట్టపై జరుగుతున్న శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దేవి శరన్నవరాత్రుల్లో తొమ్మిదో రోజున మహానవమి అంటారు. సంప్రదాయాన్ని బట్టి ఈరోజు అమ్మవారిని రెండు ముఖ్యమైన రూపంలో పూజిస్తారు.మొదటగా శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణ తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ ఆలయాల్లో తొమ్మిదో రోజున అమ్మవారు దుష్ట శిక్షణ చేసిన ఉగ్ర స్వరూపిణిగా శ్రీ మహిసాసుర మర్దిని దేవి అలంకారంలో దర్శనమును ఇస్తారు.

రెండవది సిద్ధి ధాత్రి దేవి నవదుర్గ రూపం నవదుర్గల శాస్త్రోక్త క్రమం ప్రకారం తొమ్మిదో రోజున సిద్ధాంతర దేవుని ఆరాధిస్తారు. ఏమి సమస్త సిద్ధులను విజయాలను ప్రసాదించే తల్లి. తొమ్మిదో రోజు చక్కెర పొంగలి పులిహోర గారెలు పానకము మరియు వడపప్పు నైవేద్యంగా సమర్పిస్తారు. మహిషాసుర మర్దిని స్తోత్రం అయ్యగిరి నందిని సిద్ధి ధాత్రి మంత్రం చదవడం వల్ల సకల భయాలు తొలగిపోయి విజయాన్ని సిద్ధిస్తుందిఈరోజుతో నవరాత్రులు తొమ్మిది రోజులు పూజలు ముగిసి మరుసటి రోజున అనగా నేడు మంగళవారం రోజున ఎంతో వైభవంగా విజయదశమి దసరా పండుగను జరుపుకుంటాం. హిందువులు అత్యంత భక్తులతో జరుపుకునే పండుగ. ఈ తొమ్మిది రోజులపాటు దుర్గాదేవిని తొమ్మిది ప్రత్యేక రూపాలలో పూజిస్తారు. తొమ్మిది రూపాల్లో అర్పిస్తారు. శైలపుత్రి బ్రహ్మచారిని చంద్రగంట కుసుమండ స్కందమాత కాలరాత్రి మహాగౌరి,సిద్ధిధాత్రి రూపంలో పూజలు నిర్వహిస్తారు. పండగ రోజుల్లో మనము మొక్కే అమ్మవారి రూపాలు కేవలం రాతి విగ్రహాల్లో కాదు అనునిత్యం మనతోనే ఉండే స్త్రీ మూర్తులు త్రిమూర్తులను స్పష్టంగా కనిపిస్తాయి. కుటుంబ సంతోషం ఆర్నిసలు తప్పించే ప్రతి మహిళలోనూ దుర్గాదేవికి సంబంధించిన తొమ్మిది శక్తులు అనుబంధాలు కలిగి ఉంటాయి. కూతురుగా ఇంట్లో నవ్వులు ఊహించును నుంచి తల్లిగా రక్షణ కవచం లో నిలవడం వరకు ఆమె పోషించే పాత్ర ప్రతీది నవదుర్గా ల అవతారంలో సజీవసాక్ష్యం.మహిషాసురుడిని అంతమొందించిన దసరా దుర్గా పూజ వేడుకలు కేవలం చెడుపై మంచి సాధించిన విజయానికి మాత్రమే కాదు అనుబంధాలు పునరుద్ధరణకు అనుబంధాల పునరుద్ధరణ కూడా గొప్ప వేదికగా నిలుస్తాయి.

నవదుర్గల రూపాలు కేవలం పురాణ గాధలకు గాథలకు పరిమితం కాకుశీ డా ప్రతి ఇంట కొలువైన స్త్రీ మూర్తి జీవితానికి ప్రతిబింబముగా కనిపిస్తాయి జీవితంలో తల్లిగా కుమార్తెల చెల్లిగా భార్యగా పోషించి విభిన్న పాత్రను పోషించి నవదుర్గత శక్తులను ఇస్తాయి. పుట్టింటి నేలపైన లక్ష్మీదేవి రూపంలో అడుగుపెట్టి కుమార్తె ఇంటికి నిండిన సంతోషాన్ని ఉత్సాహాన్ని తీసుకువస్తుంది.

చంద్రగుంట స్వరూపంలో సోదరునికి ధైర్యాన్ని ఇస్తూనే చెల్లిగా ఇంట్లో ఎప్పుడో అల్లరి సందడి నింపుతూ అండగా నిలుస్తుంది.

కార్తికేయని తల్లి అయినా స్కందమాతరాలు ప్రతి స్త్రీ మారినప్పుడు ఆ పరిమితమైన ప్రేమను రక్షణను తన పిల్లలకు అందిస్తుంది.

జాతీయ దీవెన నిష్ఠతో తన వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూ తన పనుల్లో ఎంతో సమర్థతను ఆచరణలో చూపుతుంది.

మహాగౌరి మనసులో పవిత్రమైన ప్రేమను నింపుకొని అర్ధాంగిని భర్త అడుగుజాడల్లో నడుస్తూ సంసారాన్ని సక్రమంగా నడిపిస్తుంది. జీవితం భాగస్వామికి ప్రశాంతతను అందిస్తూ కష్ట సమయంలో ఓర్పుతో సహనంతో అండగా నిలిచి బంధాన్ని నిలబడుతుంది.. ఆలయ ప్రధాన అర్చకులు మఠ ఓ జగదీశ్వర శాస్త్రి దసరా నవరాత్రుల గురించి చాలా క్లుప్తంగా వివరించి చెప్పారు. ఈరోజు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ సుదీర్ రావు . బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా ఇంచార్జి పునుగోటి పవన్ రావు అమ్మవారి ని దర్శనం చేసుకొని వీరికి దేవాలయ అర్చకులు రంజిత్ . విశాల్ ఇశ్వర్ ఆశీర్వాదం ఇచ్చారు.గ్రామస్తులు మహిళలు వివిధ సంఘాల నాయకులు మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజలు భక్తులు రెండు వేల ఐదు వందల భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# బైంసాలో బర్డ్స్ అండ్ బ్యాటర్ షాప్ ఘన ప్రారంభం





**- మాజీ శాసన సభ్యులు, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోంస్లే నారాయణ్ రావు పటేల్ చేతుల మీదుగా ప్రారంభం**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

భైంసా పట్టణంలో బర్డ్స్ అండ్ బ్యాటర్ షాప్ ఘనంగా ప్రారంభమైంది. మాజీ శాసన సభ్యులు, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోంస్లే నారాయణ్ రావు పటేల్ చేతుల మీదుగా షాప్ ప్రారంభోత్సవం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ్ రావు పటేల్. తో. భైంసా మున్సిపల్ చైర్మన్. తూముల దత్తాత్రే.ముందుగా రిబ్బన్ కట్ చేసి షాప్ ను ప్రారంభించారు. అనంతరం షాప్ లోని అన్ని విభాగాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.

ఈ సందర్భంగా నారాయణ్ రావు పటేల్ మాట్లాడుతూ నూతన షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. భైంసా పట్టణంలో ఇలాంటి ఆధునిక షాపుల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, వ్యాపారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. నాణ్యమైన వస్తువులు, సరసమైన ధరలతో వినియోగదారులకు మంచి సేవలు అందించాలని సూచించారు. వ్యాపారంలో నిజాయితీ, కష్టపడే తత్వం ఉంటే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక నాయకులు, వ్యాపారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్ర, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ శ్యామ్ రావు పటేల్, ఓం ప్రకాష్ లడ్డ స్వామి, వినోద్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ వేంకటేశ్వరునికి భక్తుల తాకిడి...





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

భగభగలాడే ఎండలో సైతం మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:



భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# నిర్మల్ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో వార్షిక తనిఖీ






**గ్రేవ్, పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలి**
**పెండింగ్ కేసుల పరిష్కారం, గంజాయి నిర్మూలనకు ప్రాధాన్యత ఇవ్వాలి**
**తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

వార్షిక తనిఖీల్లో భాగంగా నిర్మల్ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తనిఖీ చేశారు.

సోమవారం నిర్వహించిన ఈ తనిఖీలో డీఎస్పీ పి. శ్రీనివాస్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలకగా, ఎస్పీ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం కార్యాలయ రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు, కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. గ్రేవ్, పోక్సో కేసులతో పాటు దర్యాప్తులో ఉన్న, పెండింగ్‌లో ఉన్న, ట్రయల్ దశలో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను సమీక్షించి, నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ప్రతి కేసులో ఎస్ఓపీ పాటించాలని డీఎస్పీ పి. శ్రీనివాస్ కు సూచించారు.

కార్యాలయంలో 5ఎస్ విధానాన్ని అమలు చేస్తూ ఫైళ్లు, రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని, పోలీస్ స్టేషన్లను తరచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు.

రౌడీషీటర్లు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచాలని, గంజాయి రవాణా, విక్రయాలను అరికట్టేందుకు తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతర నిఘా కొనసాగించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని డీఎస్పీకి సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ పి. శ్రీనివాస్, సీఐలు గోవర్ధన్ రెడ్డి, సమ్మయ్య, సత్యనారాయణ, కృష్ణ, ఎస్ఐ లింబాద్రి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాములపాడు టీడీపీ ఎంపీపీ అభ్యర్థిగా సింగపూర్ నాగేష్ అమ్మ టేకూరి రామసుబ్బమ్మ ఎంపిక

## ఎన్టీఆర్ హయాం నుంచి నేటి వరకు నాలుగు దశాబ్దాలుగా పార్టీకి, ప్రజలకు విశేష సేవలు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

పాములపాడు తెలుగుదేశం పార్టీ పాములపాడు మండల ప్రజా పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) అభ్యర్థిగా వేంపెంట మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మను జూటూరు, కోల్పు ఆనందాపురం గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో చర్చించి ఎంపిక చేసినట్లు నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాం నుంచి నేటి వరకు సుమారు నాలుగు దశాబ్దాలుగా టేకూరి కుటుంబం పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. వేంపెంట గ్రామ సీనియర్ నాయకుడు దివంగత టేకూరి గాండ్ల కృష్ణుడు, ఆయన సతీమణి, మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ, వారి కుమారుడు, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు, అంతర్జాతీయ సమాజ సేవకుడు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు సేవలను కొనియాడారు.

వేంపెంట గ్రామం నుంచి సింగపూర్ వరకు రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా మానవత్వంతో ఈ కుటుంబం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. పేదలకు వస్త్రాల పంపిణీ, వారి పిల్లల చదువులకు ఆర్థిక సహాయం, అంత్యక్రియలకు ఆర్థిక సహకారం, పేద విలేకరులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేసిందని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 బంగారు కుటుంబాలు కార్యక్రమంలో భాగంగా భానకచర్ల గ్రామంలోని, నిరుపేద వృద్ధ దంపతులకు లక్షల రూపాయలు వెచ్చించి ఇంటిని నిర్మించి ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి



గుర్తింపుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు పంపిన బెస్ట్ సోషల్ అవార్డును రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా ల చేతుల మీదుగా టేకూరి.రామసుబ్బమ్మ అందుకోవడం జరిగింది. ఇటువంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా టేకూరి కుటుంబం అందరి మన్ననలు పొందిందన్నారు.

భారతదేశం నుంచి సింగపూర్‌కు వచ్చే వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు, ఇతరులకు ఆత్మీయ స్వాగతం పలికి, ఆతిథ్యం అందించే డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు గొప్ప మనసున్న వ్యక్తి అని ప్రశంసించారు. ఆయన తల్లి టేకూరి రామసుబ్బమ్మ పాములపాడు మండలానికి టీడీపీ ఎంపీపీ అభ్యర్థిగా ఎంపిక కావడం సంతోషకరమన్నారు.

జూటూరు1 ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆమెను రాజకీయాలకు అతీతంగా, వర్గభేదాలను పక్కనపెట్టి, జూటూరు, కోల్పు ఆనందాపురం గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా మండలంలోని, మొత్తం 12 ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి, టేకూరి రామసుబ్బమ్మను మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా ఎన్నుకునేందుకు సహకరించాలని కోరారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మా జూటూరు-1 ఎంపిటిసి అభ్యర్థి టేకూరి.రామసుబ్బమ్మ ను అందరితో కలిసికట్టుగా గెలిపించుకుంటామని టిడిపి నాయకులు షేక్.అబ్దుల్ హఫీజ్, మధు శేఖర్ యాదవ్, సుంకిరెడ్డి, ముర్తుజావలి, మాజీ ఉపసర్పంచ్ సలాం భాష, బషీర్ అహమ్మద్, నజువా భాష, అన్వర్ భాష, ఖాదర్ బాషా, కొల్లాపురం గోపాలకృష్ణ, జి.గొల్ల శ్రీనివాసులు, షేక్.ఇస్మాయిల్, బలిజ శ్రీనివాసులు, పి.నాగిరెడ్డి, నాయిని మధు, నాయిని ఉపేంద్ర, నాయిని మద్దిలేటి, నాయిని పూసల కృష్ణ, అర్జున్ గౌడ్, వజీర్ భాష, ఇమ్రాన్, రాజు యాదవ్, జగన్మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, బోయ లోకేష్ నాయుడు, బాలిశ్వర్, బోయ మౌలాలి, తలారి శంకర్, పిక్కిలి సురేష్ రెడ్డి, పోగు మహేష్ బాబు, బోయ నాగేష్, మధు, ఖాజా బాషా, ఇదాయతుల్లా, అబ్దుల్ జిలాని, డ్రైవర్ మా భాష, జమాల్, వలి, ఖలీల్, షేక్.షఫీ, ముర్తుజావలి, షేక్.సికిందర్ భాష, షేక్.సర్దార్ భాష, షేక్.ఇబ్రహీం, షేక్.మౌలాలి, ముర్తుజావలి, ఆటో వలి, షేక్.మన్సూర్, మున్వర్ భాష, ఇస్మాయిల్, రఫీ, ఉస్మాన్ భాష, రోఫా అబ్దుల్లా, అబ్దుల్లా, మౌలా హుస్సేన్, డ్రైవర్ ముర్తుజా, డీలర్ హుస్సేన్ సాహెబ్, పెద్దవలి, గొల్ల.వెంకటస్వామి, గొల్ల.కృష్ణయ్య, చిన్న మదిలేటి, కపిలేశ్వరం రాజు, శేఖర్ యాదవ్, గొల్ల.గోపాలు, పాశం నాగిరెడ్డి, నారాయణరెడ్డి, పారుమంచాల కృష్ణ, పూజల.వెంకన్న, బలిజ.తిరుపాలు, తెలుగు.

ఎల్లకృష్ణ, చాకలి.మల్లయ్య, కందుకూరి.చంద్రపాల్, సునీల్, అమర్నాథ్, జయచంద్ర, తదితర జూటూరు, కోల్స్ ఆనందాపురం గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వాగ్దానం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి:జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రతి సమస్యను సావధానంగా విన్న కలెక్టర్, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే పరిష్కరించాలని



ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.

అనంతరం జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో 'ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ సాచురేషన్ క్యాంపెయిన్' కు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 21వ తేదీ నుంచి నెల రోజుల పాటు 'ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ సాచురేషన్ క్యాంపెయిన్' కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి బ్యాంకింగ్ సేవలు, భీమా సౌకర్యాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు.





ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో నూతన అగ్నిమాపక కేంద్ర భవనానికి శంకుస్థాపన



**21న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా శంకుస్థాపన**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ కొమురం భీం చౌరస్తా వద్ద నిర్మించనున్న నూతన అగ్నిమాపక కేంద్రం భవన నిర్మాణానికి ఈ నెల 21న శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఇంఛార్జి అగ్నిమాపక అధికారి మామిడి భగవాన్ రెడ్డి తెలిపారు.

బుధవారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారు. ఖానాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొననున్నారు.

నూతన అగ్నిమాపక కేంద్రం భవన నిర్మాణంతో ఖానాపూర్ పరిసర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు మరింత వేగంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఖానాపూర్ ప్రాంతంలో అగ్నిమాపక సేవల కోసం దూర ప్రాంతాల నుంచి వాహనాలు రావాల్సి వస్తోందని, నూతన భవనం అందుబాటులోకి వస్తే ప్రమాదాల సమయంలో సమయం వృథా కాకుండా త్వరితగతిన స్పందించవచ్చని పేర్కొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం అధునాతన సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేంద్రం ఏర్పాటుతో ఖానాపూర్ తో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని జిల్లా అగ్నిమాపక అధికారి కోరారు.

# పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన డి.ఎస్.పి...

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో మండలంలోని పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేస్తున్నారు. సోమవారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను గుడివాడ డిఎస్పి పాల శ్రీనివాసరావు పరిశీలించారు. తన పోలీస్ సిబ్బందితో కలిసి గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావుతో పాటు గుడ్లవల్లేరు ఎస్.ఐ కొండపల్లి సురేష్‌బాబు డీఎస్పీ వెంట ఉన్నారు. ఎన్నికల్లో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా వివాద రహితంగా ఎన్నికల



ప్రక్రియను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నామని




డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# కొండలమ్మ సన్నిధిలో ప్రముఖులకు సన్మానం....



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

దసరా నవరాత్రులను పురస్కరించుకుని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులను సన్మానించారు. హైకోర్టు న్యాయమూర్తి మహేశ్వరరావు దంపతులు, ప్రముఖ సినీ నిర్మాత, చిరంజీవి క్రియేషన్స్ అధినేత చల్లపల్లి అమర్ ప్రసాదును ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు(మోహన్), ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తలు సన్మానించి అమ్మవారి చిత్ర పటాలతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు కల్లేపల్లి సుగుణ శేఖర్, పెన్నేరు శేఖర్ వడ్లమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారికి ఊంజల సేవ...





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

దసరా నవరాత్రులను పురస్కరించుకుని భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో అమ్మవారికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ సరస్వతీ దేవి అలంకారంతో అమ్మవారి ఊంజల సేవను ఘనంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించి పల్లకీ సేవను నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# కనుల పండుగగా దసరా మహోత్సవాలు...

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పనుల పండుగగా సోమవారం కొనసాగాయి. సకల ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటూ అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాక్షేత్రంలో ప్రతిరోజూ ఉత్సవమూర్తులకు అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, వాహన సేవలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు మహిళా భక్తులకు ప్రత్యేకంగా కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. పల్లకీ సేవను చేపట్టారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ పర్యవేక్షణలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. నవరాత్రుల



సందర్భంగా ఆలయాన్ని సందర్శించే మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, గాజులను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ప్రతిరోజూ అందిస్తున్నారు.

# సెలవులైన చదువుకు సెలవు లేదు.. దసరా సెలవుల్లోనూ నవోదయ శిక్షణ.. స్వర్ణ రమణయ్యకు అభినందనలు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

వెంగలాయపల్లి పాఠశాలలో దసరా సెలవుల్లోనూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయుడు స్వర్ణ వెంకట రమణయ్య దాదాపు పది రోజుల పాటు ఉచితంగా నవోదయ ప్రవేశ పరీక్ష శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి సూచనలు, మార్గదర్శకత్వం, ప్రోత్సాహంతో పాటు డిప్యూటీ డీఈవో, మండల విద్యాశాఖ అధికారి జి. సంజీవ్, ఆర్. శ్రీనివాసరావు సూచనల మేరకు ఈ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. సెలవుల్లోనూ తన సమయాన్ని వెచ్చించి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందించిన స్వర్ణ వెంకట రమణయ్యను విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి అభినందించారు. అడిషనల్ డైరెక్టర్ అందించిన ప్రోత్సాహం, ప్రేరణతోనే సెలవుల్లోనూ నవోదయ తరగతులు నిర్వహించానని ఉపాధ్యాయుడు స్వర్ణ వెంకట రమణయ్య తెలిపారు.

# శ్రీరాములపల్లి దుర్గేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

మండలంలోని శ్రీరాములపల్లి శ్రీ దుర్గేశ్వరి మాత ఆలయంలో సోమవారం దసరా నవరాత్రి మహోత్సవం 9వరోజు న ప్రత్యేక పూజలు నిర్వహించారు రియల్ ఎస్టేట్ వ్యాపారి కృష్ణమూర్తి, శోభ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి మంగమ్మ అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పలు రకాల పుష్పాలు వేపాకుహారం తో అలంకరణ చేసి అమ్మ వారికి ప్రీతిమైన పొంగల్ నైవేద్యం గా సమర్పించారు అనంతరం భక్తులకు అమ్మవారి



# దసరా నవరాత్రుల వేళ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో వైభవంగా ఆయుధపూజ పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల







ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

దసరా నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పాల్గొని పోలీస్ ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ వాహనాలకు వాహనపూజ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ప్రాంగణంలో జమ్మి మొక్కను నాటారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దసరా నవరాత్రులలో భాగంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఆయుధపూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. పోలీస్ శాఖలో ఆయుధాలు, వాహనాలు విధి నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ కోసం పోలీసులు ఉపయోగించే ఆయుధాలను గౌరవించడం, పూజించడం మన సంప్రదాయమని అన్నారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు దసరా, నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా కొండలమ్మ...

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారు శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవముల్లో భాగంగా సోమవారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేషాభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు, హోమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు(మోహన్), టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు దంపతులు, ఈఓ ఆకుల కొండలరావు దంపతులు, ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మి, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు,



కళ్ళేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని, ఎక్స్ అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మచే శ్రీ



అమ్మవారి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. సహస్రనామ కుంకుమార్చన, శ్రీ గాయత్రీ మూల మంత్రహవనములను చేపట్టారు. అనంతరం భక్తులు అందరికి దేవస్థాన సిబ్బంది ప్రసాదములు అందజేశారు.

# స్థానిక ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం...

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

స్థానిక ఎన్నికలపై మండలంలోని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలోఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలు2026 నిర్వహణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో బుధవారం నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని తెలియజేస్తూ, నామినేషన్



పత్రాల దాఖలుకు సంబంధించిన సందేహాలను సమావేశంలో నివృత్తి చేయడం జరిగింది. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, అవసరమైన పత్రాలు మరియు పాటించవలసిన విధానాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) బి.స్వర్ణలత, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి (ఏఆర్ఓ) ఎండీ ఇమ్రాన్ మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోటప్రోలు నాగు, పెన్నేరు ప్రభాకరరావు, సురపనేని పరంధామయ్య, వల్లభనేని రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కొండలమ్మ అమ్మవారి గ్రామోత్సవం... ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాములి





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

ఉత్సవ వాహనాన్ని స్వయంగా నడుపుతూ భక్తుల్లో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే రాము...

శక్తి వేషాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, కేరళ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణ...

స్వయంగా అన్న ప్రసాదం వడ్డిస్తూ...20 వేల మంది భక్తులకు అఖండ అన్న సమారాధన ప్రారంభించిన ఎమ్మెల్యే రాము

దసరా పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలి:ఎమ్మెల్యే రాము

ప్రజలందరిపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలి...

గుడ్లవల్లేరు: ప్రజలందరూ దసరా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మేలు జరగాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ప్రార్థించారు.

గుడ్లవల్లేరు మండలం వేమవరంలోని ప్రసిద్ధ శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గ్రామోత్సవ ఊరేగింపు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కనకదుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసిన వాహన రథానికి శాస్త్రోక్తంగా పూజలు చేసి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ వాహనాన్ని స్వయంగా నడుపుతూ భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు.

అమ్మవారి గ్రామోత్సవం భక్తజన సందోహం మధ్య కన్నుల పండువగా సాగింది. ఎమ్మెల్యే రాముతో పాటు కూటమి నాయకులు, మండల ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఊరేగింపులో ప్రదర్శించిన శక్తి వేషాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, కేరళతో పాటు దక్షిణ భారత సంప్రదాయ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ కళాప్రదర్శనలు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన ఊరేగింపుతో వేమవరం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

ముందుగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రుల అఖండ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. భక్తులకు స్వయంగా అమ్మవారి అన్న ప్రసాదాన్ని వడ్డిస్తూ ఎమ్మెల్యే రాము సమారాధనను ప్రారంభించారు. 20వేల మంది పైగా భక్తులకు సమారాధన ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, భక్తి భావంతో నిర్వహించే ఇటువంటి వేడుకలు ప్రజల్లో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి గ్రామోత్సవంలో భక్తులతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, భక్తుల భాగస్వామ్యంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత వైభవంగా కొనసాగాలని అన్నారు.

అనంతరం అంగుళూరు గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో జరుగుతున్న దేవి నవరాత్రులు ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు.

ఊరేగింపు కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ ఈడే మోహన్, ఈవో ఆకుల కొండలరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి,గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు, కొడాలి రామరాజు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, చేకూరు జగన్మోహన్రావు,వల్లభనేని రంగబాబు, పెన్నేరు రమేష్, పెద్దిపోయిన రాజు,తోట మల్లి, వల్లభనేని సుబ్బారావు, అట్లూరి స్వరూప్, కంచర్ల ప్రకాష్, జోజి, అబ్దుల్ సత్తార్, కళ్యాణపు నవాబు, కంచనపల్లి సుబ్రహ్మణ్యం,ఈడే కృష్ణ, తూముపద్మజ, ఏడుకొండలు, మరియు ఆలయ కమిటీ సభ్యులు...అంగలూరు నాయకులు:- వెంకటేశ్వరరావు, ధన కోటి, బండి శ్రీకాంత్, ఫణి బాబు, నాగేంద్రబాబు, చిలుములకొండ, లీల,జనసేన నాయకులు:- తోట చిన్నారి, వేలాదిగా భక్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దరూర్ కు చెందిన ప్రజావాహిని అగ్రిసెట్‌లో రాష్ట్రస్థాయి 9వ ర్యాంక్ సాధించినశీదుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

జగిత్యాల అర్బన్ మండలం దరూర్ గ్రామానికి చెందిన ఊరే లతా రమేష్ దంపతుల కుమార్తె ప్రజ్ఞావాహిని ఇటీవల నిర్వహించిన అగ్రిసెట్ లో రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంక్ సాధించిన సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు

ఈ సందర్భంగా ప్రజ్ఞావాహిని మరియు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల పొలాస వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చర్ డిప్లొమా పూర్తి చేసి, అగ్రిసెట్‌లో రాష్ట్రస్థాయి 9వ ర్యాంక్ సాధించడం అభినందనీయమని అన్నారు. ప్రజ్ఞావాహిని ఉన్నత విద్యలో మరింతగా రాణించి, వ్యవసాయ రంగంలో మంచి భవిష్యత్తుకు చేరాలని



అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రావు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు గంగారెడ్డి, పనకంటి అనిల్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండల అభివృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన మహేశ్వర్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

జగిత్యాల మున్సిపల్ కార్యాలయం లో మేనేజర్ గా డెప్యూటేషన్ పై బదిలీ అయినా రాయికల్ మండల అభివృద్ధి అధికారిగా ఈ రోజు మహేశ్వర్ ,పదవి బాధ్యతలు స్వీకరించారు

ఎంపీవో మల్లాపూర్ తో పాటు రాయికల్ అదనపు బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వంఅని మండల అభివృద్ధి అధికారులు తెలిపారు



# జగిత్యాల ప్రజావాణిలో ,16 ఫిర్యాదులు, సత్వరమే పరిష్కరించాలి – జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్







ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం జగిత్యాల కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం16 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.

ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. వై ప్రసాద్, ఆర్డీవోలు మధు సూదన్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి వేడుకల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు.

# జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్,





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయుధ పూజలు, వాహన పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఆయుధాలకు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ఎం.టి.) విభాగంలో పోలీస్ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్, తన సతీమణి స్నేహా శబరీష్, ఐఏఎస్ తో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విజయదశమి ధర్మానికి, ధైర్యానికి, విజయానికి ప్రతీకగా నిలిచే పండుగ అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రజలు తమ లక్ష్యాలను సాధిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజల రక్షణే లక్ష్యంగా ఆయుధ పూజలు

పోలీస్ విధుల్లో కీలకమైన ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది మరింత నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ధైర్యం, క్రమశిక్షణ, అప్రమత్తతతో వ్యవహరిస్తూ ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించాలని సూచించారు.

అనంతరం ఎం.టి. విభాగంలో పోలీస్ వాహనాలకు పూజలు నిర్వహించారు. నేరాల నియంత్రణ, గస్తీ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన, ప్రజలకు సత్వర సేవలు అందించడంలో పోలీస్ వాహనాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. వాహనాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుతూ, విధి నిర్వహణలో సమర్థవంతంగా వినియోగించాలని సిబ్బందికి సూచించారు.

విజయదశమి పండుగ పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, విజయాలను తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో మహబూబాబాద్ జిల్లాలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

# రాంపూర్ గ్రామంలో వాలీబాల్,కబడ్డీ టోర్నమెంట్లను ప్రారంభించిన సర్పంచ్ వట్టెల నిర్మలశ్రీశైలం యాదవ్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో సోమవారం వాలీబాల్,కబడ్డీ టోర్నమెంట్లను గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మలశ్రీశైలం యాదవ్ ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడంతో పాటు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్లను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు యువత శారీరక దృఢత్వానికి,మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.గ్రామీణ క్రీడాకారుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని,వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు క్రీడారంగంలోనూ ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.గ్రామంలో క్రీడలకు అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత





ఇస్తామని,యువతకు అండగా ఉంటూ వారి ప్రతిభను వెలికితీసేందుకు సహకరిస్తామని అన్నారు.వాలీబాల్,కబడ్డీటోర్నమెంట్ల ప్రారంభంతో గ్రామంలోక్రీడావాతావరణంనెలకొంది.

క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనేందుకుసిద్ధమయ్యారు.ఇలాంటి టోర్నమెంట్ల నిర్వహణతో యువతలో ఐక్యత,క్రమశిక్షణ,జట్టుగా పనిచేసే తత్వం పెంపొందుతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,వార్డు సభ్యులు కాకి రాము,చంద్రకళ-సుధాకర్,తిక్కల జంగయ్య,చెరువు జనరల్ సెక్రెటరీ చిల్కం శేఖర్,డైరెక్టర్ తిక్కల మహేష్,మాజీ సర్పంచ్ డి.యాదయ్య,మాజీ ఎంపిటిసి కటికల యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,వాలీబాల్ నిర్వాహకులు బాలు,నందు,చింటూ,శివ,కబడ్డీ నిర్వాహకులు శేఖర్,శివలింగం,నందు,శ్రీశైలం,సంతోష్,శ్రావణ్, చందు,రామకృష్ణ,గ్రామ పెద్దలు,యువకులు రొయ్యలరమేష్,ముక్తాలమల్లేష్,రమేష్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

# ఈత చెట్టు పై నుండి జారిపడి మరణించిన గీతా కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన గున్నాల ఎల్లయ్య వయస్సు 60

అనే గీతా కార్మికుడు ప్రమాదవశత్తు ఈత చెట్టుపై నుండి శుక్రవారం( 16- 10 -26 )

రోజున జారిపడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని మధిర గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, ఆ నిరుపేద కుటుంబానికి పెద్ద దిక్కు అయినా ఎల్లయ్య మృతితో అతని భార్య ఇద్దరు పిల్లలు అనాధలుగా మీగిలినారని ఆ కుటుంబం వీధిన పడిందని ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి అన్ని విదాలుగా ఆదుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు శ్రీనివాస్ గౌడ్ కు జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సత్యనారాయణ గౌడ్ కు గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి

శ్రీనివాస్ గౌడ్ వెంకటస్వామి గౌడ్ మల్లేశం గౌడ్ మహేందర్ గౌడ్ ఎల్లా గౌడ్ లు విజ్ఞప్తి చేశారు,

# బతుకమ్మ కుంట ఏదీ..? మహిళలకు కష్టాలేంటి..?



- లక్ష్మీనగర్‌లో కనీస సౌకర్యాలు కరువు
- చీకట్లో బతుకమ్మ వేడుకలు.. పాములు, పురుగులతో ప్రమాదం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

తెలంగాణసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేళ మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించడంలోఅధికారులువిఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ బండ్లగూడ లక్ష్మీనగర్ కాలనీలో బతుకమ్మలు ఆడేందుకు సరైన కుంట లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పండుగ కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలోనూ విద్యుత్ దీపాలు, తగిన వెలుతురు, ఇతర కనీస సదుపాయాలు లేక మహిళలు అవస్థలు పడుతున్నారు. రాత్రివేళ చీకట్లో పాములు, విషపురుగుల ప్రమాదం పొంచి ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకునే పాలకులు, అధికారులు క్షేత్రస్థాయిలో మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడంపై కాలనీవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి బతుకమ్మ కుంటను అభివృద్ధి చేయడంతోపాటు విద్యుత్ దీపాలు, భద్రతా ఏర్పాట్లుకల్పించాలనిలక్ష్మీనగర్‌మహిళలు,కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# నిత్యావసర వస్తువుల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ శ్రీ తూనం శ్రవణ్ కుమార్.

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో దసరా పండుగను పురస్కరించుకొని, మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మున్సిపాలిటీ తరుపున నిత్యావసర వస్తువులను తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ పంపిణీ చేశారు.పట్టణ పారిశుధ్యం, అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిరంతరం కృషి చేస్తున్న మున్సిపల్ సిబ్బంది సేవలను గుర్తించి, పండుగ వేళ వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సేవలను గౌరవించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.మున్సిపల్ సిబ్బందే పట్టణ అభివృద్ధికి వెన్నెముక. వారి కృషి, అంకితభావం వల్లే పట్టణంలో పారిశుధ్యం, ప్రజా సేవలు నిరంతరం కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్యాంసుందర్ , వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి సోమ రజిని రాజశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దసాని సురేష్, భూసాని జయమ్మ ఉప్పలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# " కత్తిపోటు కన్నా కర్మ పోటు చాలా తీవ్రమైనది."




ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం...

కత్తి ద్వారా జరిగే గాయం కంటే మన కర్మ ఫలితానికి వచ్చే శిక్ష చాలా పెద్దది. చాలా ప్రమాదకరమైనది కూడా. మానవ జీవితంలో శారీరక గాయాలు అన్నవి చాలా సహజం. ఒక వ్యక్తిని మరొక వ్యక్తి గాయపరిస్తే అది 'కత్తిపోటు. కానీ దానికంటే మించి తీవ్రమైనది కర్మ పోటు. కర్మ పోటు అంటే మనం ఇతరులకు మంచిగాని, చెడుగాని ఏది తలపెట్టినా అది తిరిగి మనకే వస్తుంది అని అంటారు. మనం చేసే కీడు ఏదో ఒక రూపంలో మనకు రెట్టింపై తిరిగి వస్తుంది. దానినే కర్మ పోటు అంటారు. కత్తిపోటు వల్ల కలిగిన గాయం మందులతో మానిపోతుంది. కానీ కర్మతో వచ్చే గాయం చావు దెబ్బతీస్తుంది. కర్మపోటుతో మనిషికి తట్టరుకోలేని నష్టం కలుగుతుంది. ఈ కర్మ పోటుకి రాజైనా ,చక్రవర్తి అయినా, పేదవాడైనా ఎవరైనా సరే ఈ జన్మలోనైనా వచ్చే జన్మలోనైనా అది అనుభవించాల్సిందే. ఒక్కోసారి వ్యక్తి చేసిన ఘోరమైన పాపాలు అతనితోనే అంతము కావు వారి పిల్లలకు ,రాబోయే తరాలకు కూడా ఆ కర్మల ప్రభావం శాపంగా మారుతుందని పెద్దలు చెబుతారు. కత్తిపోటు కేవలం శరీరానికి పరిమితమైతే, కర్మ పోటు జీవితాన్ని సర్వనాశనం చేస్తుంది. కర్మ అనే అదృశ్య హస్తం ప్రతి ఒక్కరి పనులను గమనిస్తూనే ఉంటుంది. చాలామంది అనుకుంటారు ఆ... ఎవరు చూశారులే అని.. కానీ మానవ శక్తి మించిన మహాశక్తి ఒకటి ఉందని ,అది ఎప్పుడు గమనిస్తూనే ఉంటుందని ,దానినే మనం దైవం అంటామని గ్రహించాలి. అందుకే మహా మహా చక్రవర్తులు కూడా వారి కర్మను తప్పించుకోలేకపోయారు. మనం ఇతరులకు మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ చెడు చేయకూడదనే నైతిక సూత్రాన్ని గుర్తుంచుకోవాలి.

మానవుడు సంఘజీవి. సమాజంలో బ్రతికేటప్పుడు ప్రతి మనిషి ఒకరికొకరు సహాయం చేసుకుంటూ జీవించాలి. కానీ స్వార్థం ,కుళ్ళు, కుతంత్రం, అసూయ ,క్రోధం వంటి దుర్గుణాల వల్ల మనుషులు తోటి వారికి ద్రోహం చేస్తూ ఉంటారు. కొందరైతే నమ్మించి మోసం చేస్తుంటారు. అది మహా పాపం. ఆ పాపాన్ని ఏదైనా అనుభవించేటప్పుడు గాని తెలియదు. అప్పుడు మేము ఏం పాపం చేశామో భగవంతుడా!! అని విలపించినా ప్రయోజనం ఉండదు. కత్తిపోటు తిన్న వ్యక్తికి సమాజంలో కొంతవరకు సానుభూతి లభిస్తుంది. అందరూ అతనికి సహాయం చేయటానికి ముందుకు వస్తారు .కానీ తప్పుడు పనులు చేసి సమాజంలో దొరికిపోయిన వ్యక్తి పరిస్థితి ఘోరంగా ఉంటుంది. సమాజం అతను మారినా నమ్మక, సూదులు వంటి మాటలతో కుళ్ళబొడుస్తూ ఉంటుంది. వారి పరువు, గౌరవం మట్టిపాలవుతాయి. సమాజం వారిని వారి కుటుంబాన్ని కూడా చీదరించుకుంటూ ఉంటుంది. జీవితాంతం చెరిగిపోని మచ్చగా మిగిలిపోతుంది. అంతేకాదు తప్పుడు పని చేసిన వ్యక్తి బయటికి ఎంత హాయిగా కనపడినా అతని అంతరాత్మ లేదా మనస్సాక్షి అతని ప్రతిరోజు పొడుస్తూనే ఉంటుంది ఈ మానసిక వేదన కత్తిపోటు కంటే కూడా నరకప్రాయంగా ఉంటుంది. కత్తితో గాయపరిస్తే ఒకరు ,ఇద్దరు గాయపడతారు కానీ అధికారంలో ఉండి బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు చేసే తప్పుడు పనుల వల్ల అంటే అవినీతి ,అన్యాయం వల్ల లక్షల మంది జీవితాలు నాశనం అవుతాయి.

ఉదాహరణకు ప్రాణం పోసే మందులు కూడా నకిలీవి తయారవుతూ ఉన్నాయి. తినే ఆహారం కూడా కల్తీ అవుతున్నది. ప్రజలు తినే సరుకుల్లో ఈ రోజుల్లో ఎన్నో నకిలీ సరుకులు వస్తున్నాయి. తాత్కాలికంగా వాటి వల్ల లాభం పొందినా ఆ పాపం అతని కుటుంబాన్ని ఏదో ఒక రూపంలో రోడ్డును పడేస్తుంది. అలాగే న్యాయాన్ని తొక్కి, నొక్కి అన్యాయాన్ని గెలిపించేవారు తాత్కాలికంగా డబ్బు సంపాదించవచ్చు కానీ ఆ కర్మ వారి ఇంట్లోనే అనారోగ్యంగాను పిల్లల నాశనంగాను మారి వారిని నిలువునా ముంచేస్తుంది. దీనినే కర్మ అంటారు. కాబట్టి సమాజంలో బ్రతికే ప్రతి ఒక్కరూ శారీరక హింసకు దూరంగా ఉండటమే కాకుండా ,తమ పనులు ఆలోచనలను కూడా ధర్మబద్ధంగా ఉండేలా చూసుకోవాలి అప్పుడే కర్మ పోటు అనే సుడిగుండంలో పడకుండా సుఖ సంతోషాలతో జీవించగలం.



శశిబాల.... శుభోదయం.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై అవగాహన సదస్సు..

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి..





గొల్లప్రోలు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

:గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి కె. శైలజ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలన్నారు.ఎంపీడీవో ఎన్. సెలెట్ రాజు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సిద్ధంగా ఉందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేస్తామని తెలిపారు. ఇతరులు కోరినా జాబితా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఎస్ఐ ఎన్. రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పోలీసుల నిఘా ఉంటుందని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి కె. శైలజ, ఎంపీడీవో ఎన్. సెలెట్ రాజు, ఎస్ఐ ఎన్. రామకృష్ణ, ఏఓలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సామర్లకోటలో జనసేనలోకి చేరికలు

## తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ఆకుల పెదబాబు, ఆకుల దుర్గ, వారి అనుచరులు





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ సామర్లకోట పట్టణంలోరాజకీయ చేరికలు చోటుచేసుకుంటున్నాయి. పట్టణంలోని 20వ వార్డు సంగీతరావుపేట ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకుడు ఆకుల రామారావు కుమారుడు ఆకుల పెదబాబు, ఆకుల దుర్గతో పాటు వారి అనుచరులు జనసేన పార్టీలో చేరారు.

కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా పార్టీలో చేరిన వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సామర్లకోట పట్టణ అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాస్ సరోజ వాసు, సామర్లకోట మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి పిట్టా జానకి రామారావు, మంచం సాయిబాబు, మండల శ్యామ్ కుమార్, లాయర్ శ్రీను, మాజీ సామర్లకోట మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, కనూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న ఈ చేరికలు సామర్లకోట పట్టణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రైతులకు ప్రభుత్వం దసరా కానుక

## SRSP ఇందిరమ్మ వరద కాలువ ప్యాకేజీ-3 పనులకు రూ.211.172 కోట్లతో పరిపాలనా ఆమోదం

**-కాలువల పటిష్టత, సీసీ లైనింగ్ పనులకు అదనంగా రూ.40.779 కోట్లతో కొత్త టెండర్లకు అనుమతి**

**-హుస్నాబాద్ నియోజకవర్గంలో 38 బ్రిడ్జిల నిర్మాణం.. 22 గ్రామాల్లో 24,398 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం**

**-ఏడాది లోపు పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

హుస్నాబాద్ నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి సౌకర్యాలు మరింత మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుక అందించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (రా=హ్రా) పరిధిలోని ఇందిరమ్మ వరద కాలువ ప్యాకేజీ-3 పనులకు సంబంధించి ప్రభుత్వం జీవో నెం.518 (G.O.Rt.No.518, తేదీ: 19.10.2026) ద్వారా కీలక పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని వెల్లడించారు.

రైతులకు సాగునీరు అందించడంతో పాటు నీటిపారుదల వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.211.172 కోట్లతో వేరియేషన్ ఎస్టిమేట్-××కు పరిపాలనా ఆమోదం లభించగా, మరోవైపు ఎడమ, కుడి ప్రధాన కాలువల్లో సీసీ లైనింగ్, అదనపు నిర్మాణాల కోసం రూ.40.779 కోట్లతో కొత్త టెండర్లు పిలిచేందుకు ప్రత్యేకంగా అనుమతి మంజూరైందని తెలిపారు.

**హుస్నాబాద్ నియోజకవర్గంలో 38 బ్రిడ్జిల నిర్మాణం**

ఎంఎంఆర్ కుడి ప్రధాన కాలువ పరిధిలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో మొత్తం 38 బ్రిడ్జిల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులతో 22 గ్రామాలకు చెందిన రైతులకు, మొత్తం 24,398 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరనుంది.

చిగురుమామిడి మండలం:

మండలంలోని ఇందుర్తి, ముదిమాణిక్యం, రామంచ, సీతారాంపూర్, రేకొండ, బొమ్మనపల్లి, పీచుపల్లి, చిన్న ముల్కనూర్ గ్రామాల్లో 19 బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఈ పరిధిలో 5,620 ఎకరాల ఆయకట్టు ఉంది.

సైదాపూర్ మండలం, దూదేనపల్లి, ఆకునూర్, పేర్కపల్లి, వెంకటేశ్వరపల్లి, ఘన్‌పూర్, బొమ్మకల్, అమ్మనగుర్తి, ఏక్లాస్‌పూర్, ఎలబోతారం, గొడిశాల, రాయికల్, సైదాపూర్, సోమారం, వెన్నంపల్లి గ్రామాల్లో మరో 19 బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఈ పరిధిలో 18,778 ఎకరాల ఆయకట్టు ఉంది. రెండు మండలాల్లో కలిపి 38 బ్రిడ్జిల నిర్మాణంతో 22 గ్రామాల్లోని రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపడనున్నాయని మంత్రి తెలిపారు. ఎంఎంఆర్ ప్యాకేజీ కింద పెండింగ్ పనులను ఏడాదిలోపు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.

**కాలువల పటిష్టతకు రూ.40.779 కోట్లతో ప్రత్యేక పనులు**

ఎడమ ప్రధాన కాలువ (రావీజ), కుడి ప్రధాన కాలువ (RMC) పరిధిలోని సున్నితమైన ప్రాంతాల్లో సీసీ లైనింగ్ పనులు, అదనపు నిర్మాణాల కోసం రూ.40.779 కోట్లతో కొత్త టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ పనుల ద్వారా కాలువల పటిష్టత పెరగడంతో పాటు నీటి సరఫరా మరింత సమర్థవంతంగా జరిగి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

పట్టణీకరణ విస్తరణ, గ్రానైట్ క్వారీల ఏర్పాటు వంటి క్షేత్రస్థాయి మార్పులను పరిగణనలోకి తీసుకుని ప్యాకేజీ పరిధిలోని 9,125 ఎకరాల ఆయకట్టును తొలగించడంతో పాటు, ఒప్పంద విలువను రూ.8.83 కోట్లు తగ్గించినట్లు తెలిపారు.

పనులకు సాంకేతిక మంజూరు ఇచ్చే ముందు నేల వర్గీకరణ, డిజైన్లు, డ్రాయింగ్‌ల పరిశీలనతో పాటు నిబంధనల ప్రకారం టెండర్ల ప్రక్రియ నిర్వహించే బాధ్యతలను కరీంనగర్ ఇంజనీర్-ఇన్-చీఫ్ పర్యవేక్షిస్తారని జీవోలో పేర్కొన్నట్లు మంత్రి వివరించారు. రైతాంగ సంక్షేమానికి, సాగునీటి రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఈ పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపడేలా నిరంతరం కృషి చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రాంతీయ రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జగన్మోహన్ రెడ్డి ముందు మీ పార్టీ నేతల వ్యవహారాలపై సమాధానం చెప్పండి రాచకొండ లక్ష్మయ్య

గుంటూరు,ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రెస్‌మీట్‌లు పెట్టి మాట్లాడటం కాదు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి, అవినాష్ రెడ్డి వ్యవహారాలపై మీ వైఖరి ఏమిటో నిజాయితీ ఏందో ప్రజలకు చెప్పండి

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ నియోజకవర్గంలోఅయినా సరే నామినేషన్ వేయటానికి కూడా నామినేషన్ వేయటానికి కూడా భయపడే విధంగా జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేశారు, నామినేషన్ వేయటానికి బయలుదేరితే కిడ్నాప్ చేశారు, హత్యలు చేశారు, దౌర్జన్యాలు చేశారు, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామము ఏకగ్రం కావాలి అన్నారు, గ్రామానికి 10 లక్షల రూపాయలు ఇస్తానన్నాడు, అలాంటి దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి, గతంలో నీ పాలనలో జరిగిన దాడులు, దౌర్జన్యాలను ప్రజలు మర్చిపోలేదు. ఈరోజు మాత్రం ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని మేము కోరుతున్నాం లక్ష్మయ్య అన్నారు, నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలపై దాడులు ఆపండి. మీ పార్టీ నాయకులను రెచ్చగొట్టడం మానుకోండి. సింహాలు, పులులమని మాటలు చెప్పడం కాదు.. నీవు పిల్లి అని అందరికి తెల్సు, ప్రజాస్వామ్యంపై నీకు ఎంత గౌరవం ఉందో ప్రజలందరి తెల్సు, చంద్రబాబు నాయుడుకి పవన్ కళ్యాణ్ కి ఎక్కడ మంచి పేరు వస్తుందో అని జగన్ మోహన్ రెడ్డి పంజాబ్ నుంచి రౌడీలను తీసుకువచ్చి గన్ ఇచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయటానికి సిద్ధమయ్యారు ఇలాంటి దుర్మార్గాన్ని ప్రజలు సీ కొడుతున్నారు, సజ్జల రామకృష్ణారెడ్డి ప్రెస్మీట్లోచెబుతున్నాడు మేము అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ సంఘటన జరగలేదని రామకృష్ణారెడ్డి మీకు దమ్ము ధైర్యం ఉంటే నీకు వీడియోలు చూపిస్తాం మీ పరిపాలనలో సర్పంచులు గాని జడ్పీసీలు గాని ఎంపీటీసీలు గాని ఏ విధంగా చేశారు మీ నాయకులు నీకు బుద్ధి జ్ఞానం లేక ఆ విధంగా మాట్లాడుతున్నావ్ ప్రజల సొమ్ము దోచుకొని ప్రజల రక్తాన్ని తాగినోడు ఇంత గొడవలు జరగలేదా అది నోరో తాటి మట్ట ఏం మాట్లాడుతున్నావ్ సజ్జల నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు జాగ్రత్తగా మాట్లాడు అధికారుల్ని అబ్బ జాగిరి కాదు అది తెలుసుకో మీరు అధికారంలో ఉన్నప్పుడు పోలీసులు అధికారులు ఏ విధంగా ఏడిచారు ఉద్యోగస్తులు ఏ విధంగా హింస పెట్టారు నెలల జీతం ఇచ్చారా



ఈ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర ఎన్నికల సంఘానికి, సంబంధిత అధికారులకు, పోలీస్ శాఖకు మా హృదయపూర్వక ధన్యవాదాలు.ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉన్నవారు కూడా ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని కోరుతున్నాం.దౌర్జన్య రాజకీయాలకు స్వస్తి పలకాలి.. ప్రజాస్వామ్యమే గెలవాలని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**28 జెడ్పీటీసీ, 419 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు**

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష**




నరసరావుపేట, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:

పల్నాడు జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను పారదర్శకంగా,నిష్పక్షపాతంగా,ప్రశాంతవాతావరణం లో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష తెలిపారు. సోమవారం సాయంత్రం నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా ఎన్నికల షెడ్యూల్, ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను వెల్లడించారు.

జిల్లాలో మొత్తం 28 జెడ్పీటీసీ, 419 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో సుమారు 12 లక్షల 42 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని పేర్కొన్నారు.

**అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల స్వీకరణ**

రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిందని సంయుక్త కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 21వ తేదీ నుంచి 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఎంపీటీసీ స్థానాలకు సంబంధిత మండలాల్లో నియమించిన రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారని, జెడ్పీటీసీ స్థానాలకు నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో తాను నామినేషన్లు స్వీకరిస్తానని వివరించారు.అక్టోబర్ 24వ తేదీన నామినేషన్ల పరిశీలన నిర్వహిస్తామని, తిరస్కరణకు గురైన నామినేషన్లపై అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 25వ తేదీన అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఎంపీటీసీ అభ్యర్థులు సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో, జెడ్పీటీసీ అభ్యర్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అప్పీల్ దాఖలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబర్ 27వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.

**నవంబర్ 3న పోలింగ్.. 5న ఓట్ల లెక్కింపు**

ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు సంయుక్త కలెక్టర్ వెల్లడించారు. నవంబర్ 5వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటిస్తామని తెలిపారు.

**1,548 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**

జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 1,548 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సంజనా శ్రీహర్ష తెలిపారు. వీటిలో 706 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 488 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని పేర్కొన్నారు.

**ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ప్రత్యేక నిఘా**

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ప్రతి మండల స్థాయిలో స్థిర నిఘా బృందాలు, ఎగిరే తనిఖీ బృందాలు, ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా బృందాలకు అవసరమైన అధికారాలు అప్పగించి, ఎన్నికల సమయంలో అక్రమాలకు తావులేకుండా పర్యవేక్షణ చేపడుతున్నట్లు వెల్లడించారు.జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాల ద్వారా 24 గంటల పాటు తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల అధికారులకు సంపూర్ణ సహకారం అందించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి

### ధర్మం, సత్యం, ఐకమత్యం విజయదశమి సందేశం

### -- చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ధైర్యం, ధర్మం, సత్యం, ఐకమత్యం, ఆత్మవిశ్వాసం వంటి గొప్ప విలువలను మనకు బోధిస్తుందని సీఎం అన్నారు. మనలోని అహంకారం, అసూయ, ద్వేషం, అన్యాయం వంటి చెడు లక్షణాలను విడనాడి, ప్రేమ, కరుణ, సోదరభావం, మానవత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ పండుగ సందేశమిస్తోందని పేర్కొన్నారు.

రాక్షసుడైన మహిషాసురుడిని సంహరించి దుష్టశక్తులపై విజయం సాధించిన అమ్మవారి శక్తి, శ్రీరాముడు రావణాసురుడిపై సాధించిన విజయాన్ని విజయదశమి పర్వదినం గుర్తుచేస్తుందని తెలిపారు. సత్యం, ధర్మం, న్యాయం ఎప్పటికైనా విజయం సాధిస్తాయనే విశ్వాసాన్ని ఈ పండుగ మనలో పెంపొందిస్తుందని అన్నారు. తెలంగాణలో దసరా వేడుకలకు ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రాధాన్యం ఉందని సీఎం గుర్తుచేశారు. పండుగ సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు చేయడం, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దలకు అందజేసి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం మన సంప్రదాయాల్లో భాగమని తెలిపారు. ఈ ఆచారం ప్రకృతిని ప్రేమించడం, పెద్దలను గౌరవించడం, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించుకోవడం వంటి విలువలను చాటిచెబుతుందని పేర్కొన్నారు. ఈ విజయదశమి ప్రతి ఇంటా ఆనందాల పూలు పూయించాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని సీఎం ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలంతా సంతోషంగా, సౌభ్రాతృత్వంతో పండుగను జరుపుకోవాలని, ధర్మం, మానవత్వం, ఐకమత్యం వెల్లివిరిసే సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఏలూరు నగర అభివృద్ధికి పక్కా ప్రణాళికలి

### చిన్న స్థాయి నుంచి వచ్చిన శ్రీ రెడ్డి అప్పలనాయుడు కి టికెట్ కేటాయింపు గొప్ప నిర్ణయం

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
ఏలూరు నగర అభివృద్ధి కోసం పని చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తాం. హమాలీ కూలీ గా, కార్మిక సంఘాల నాయకుడిగా పని చేసిన శ్రీరెడ్డి అప్పలనాయుడు లాంటి వ్యక్తిని ఏలూరు మేయర్ అభ్యర్థిగా శ్రీ పవన్ కళ్యాణ్ ఎంపిక చేయడం గొప్ప విషయం' అని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖామాత్యులు, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. కూటమి పార్టీలు సమన్వయంతో పని చేసి 2024 కంటే మంచి మెజారిటీతో ఏలూరు మేయర్ పీఠం సాధిస్తామన్నారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కూటమి పార్టీల సమన్వయ సమావేశం సోమవారం హోటల్ ఎన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ



"ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే అభివృద్ధి, సూపరిపాలన, సంక్షేమంలో అయిదో స్థానం లో నిలిచింది. '22 ఏ' భూముల పరిష్కారం ఏలూరులోనే మొదలుపెట్టాం. త్వరలో 22 సీ లో ఉన్న భూముల సమస్య తీర్చేలా పరిష్కారం వెతుకుతాం. ఈ ఎన్నికల్లో ఏలూరు నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వెళ్తాం. ఒకపక్క రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరుగుతుంటే, స్థానిక సంస్థల పరిధిలో సైతం మరింత అభివృద్ధి చేసేలా ఈ ఎన్నికల్లో విజయం దోహదపడుతుంది. జనసేన పార్టీ అభ్యర్థి అయిన శ్రీ రెడ్డి అప్పలనాయుడు ని మేయర్ గా, 62 డివిజన్లలో కూటమి పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి అభివృద్ధిలో ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరుతున్నాం" అన్నారు.
ఈ సమావేశంలో ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థి శ్రీ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, కూటమి నాయకులు కిషోర్, అంబికా కృష్ణ, శ్రీ నారా శేషు పాల్గొన్నారు.

## పల్లె పండుగ రోడ్డు తవ్వేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు

**రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలకు ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశం**
**ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్న పవన్ కళ్యాణ్**

**తిరుపతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
తిరుపతి జిల్లా, పుల్లంపేట మండల పరిధిలోని అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య పల్లెపండుగ కార్యక్రమం ద్వారా నిర్మించిన రోడ్డును ధ్వంసంచేసినఘటననురాష్ట్రఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా పరిగణించారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన వైసీపీ నాయకుడు సుబ్బారెడ్డిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోడ్డు ధ్వంసం, తదుపరి చర్యలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో సమీక్షించారు. వారం రోజుల క్రితం పల్లెపండుగ 3.0



ద్వారా రూ. 4.75 కోట్లతో నిర్మించిన రోడ్డును సుబ్బారెడ్డి అనే వ్యక్తి,
వెంకటసుబ్బారెడ్డి అనే మరో వ్యక్తి సాయంతో 100 మీటర్ల మేర ట్రాక్టర్‌తో దున్నేశారని, గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు అధికారులు వివరించారు. సాయంత్రంలోపు అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యులపై తీసుకోవాల్సిన చర్యలపై పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు సౌకర్యం కలిగించే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని, పల్లెపండుగ రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ధనంతో నిర్మించిన రహదారిని ధ్వంసం చేయడం అనేది దుర్మార్గపు చర్య అనీ, ఆ చర్యలకి పాల్పడ్డ నాయకులు, వారి వెనుక ఉన్నవారినీ కూడా చట్టం ముందు నిలబెట్టాలని స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం ఇచ్చే మౌలిక సదుపాయాలుకి ఎవరు నష్టం చేశారో వారి నిజ స్వరూపం అందరికీ తెలియచేయాలి అన్నారు. అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ని వర్తింపజేసి జరిగిన నష్టాన్ని వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

### భక్తిశ్రద్ధలతో దుర్గా హోమం నిర్వహణ





**సీతాఫల్మండి, అక్టోబర్ 19 (ట్రైనెట్ న్యూస్):**
సీతాఫల్మండి బీదలబస్తిలోని శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో దుర్గా హోమం నిర్వహించారు.ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో సుందరంగా అలంకరించిన అర్చకులు నిఖిల్‌ను పలువురు భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శేషగిరిరావు, మల్లేశ్, సత్యనారాయణ, రాజమౌళి, గోవింద్, శ్రీనివాస్, శ్రీకాంత్, చందనప్రియ, వందనప్రియ, బుచ్చమ్మ, వర్షిక తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినోపై డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ

**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19 :**
రాష్ట్రంలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్‌నినో పరిస్థితులపై అధ్యయనానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీకి చైర్మన్‌గా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతోపాటు వాకిటి శ్రీహరి సభ్యులుగా వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఆదేశాలు జారీ చేసింది.కరువు



పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలపై ఈ కమిటీ సమీక్షించనుంది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనుంది. నీటి లభ్యత, తాగు నీటి సరఫరాపై నిరంతర సమీక్షలు నిర్వహించనుంది. ఇక జల సంరక్షణకు ప్రాధాన్యం.. ఇంకుడు గుంతలు, ఊట కుంటల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించనుంది.
వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టనుంది. వేసవికి ముందే గ్రామీణ నీటి సమస్యల గుర్తింపు, పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయనుంది. అలాగే ఎల్‌నినో ప్రభావంపై ఎప్పటికప్పుడు సమీక్షించి.. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది.

## స్థానిక ఎన్నికల్లో కూటమిని గెలిపించండి: సీఎం చంద్రబాబు

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19 :**
స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థల్లో ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.2029 నాటికి 36 సాగునీటి ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పోలవరం, అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని చెప్పారు. విశాఖ, తిరుపతి, అమరావతిని ఆర్థిక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని, నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.
గత ప్రభుత్వ పాలనలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు రెండున్నరేళ్లు పట్టిందని విమర్శించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో




పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, యువత, మహిళలకు ప్రాధాన్యమిచ్చామని, ఆయా వర్గాలకు 63.6 శాతం సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. ప్రజలు మెచ్చిన అభ్యర్థులను ఎన్నుకొని అభివృద్ధికి తోడ్పడాలని సీఎం కోరారు.

## ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి








**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
తెలంగాణ ప్రభుత్వం అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫూచర్ సిటీ ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఫ్యూచర్ సిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్, ఫూచర్ సిటీ పోలీస్ కమిషనర్ (సీపీ ) తరుణ్ జోషితో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఫూచర్ సిటీ భవిష్యత్ అవసరాలు, పారిశ్రామిక, నివాస ప్రాంతాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త కమిషనరేటు తీర్చిద్దినట్లు అధికారులు వెల్లడించారు.యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' సందర్శన:కమిషనరేట్ ప్రారంభోత్సవం సీఎం రేవంత్ రెడ్డి యాచారం మండలం మంగలితండా వద్ద నేషనల్ ఇనిస్టిట్యుట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని సందర్శించారు. ఆ ప్రాంగణంలోనే నిర్వహించబోయే ఇన్వెస్ట్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏలేశ్వరంలో పోలీసుల కవాతు





**యజ్ఞ న్యూస్ జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఏలేశ్వరం పట్టణంలో పోలీసులు కవాతు నిర్వహించారు. సీఐ బి. సూర్య అప్పారావు, ఎస్ఐరామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో వజ్ర వాహనాలతో పోలీసు బలగాలు పట్టణంలోని ప్రధాన వీధుల్లో కవాతు చేపట్టాయి.ఎన్నికల సమయంలో ఎలాంటిఅవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కవాతు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు శాంతియుతంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని సీఐ సూచించారు.

## గొల్లప్రోలు చైర్‌పర్సన్ బరిలో 9 మంది

### కౌన్సిలర్ స్థానాలకు 113 మంది నామినేషన్లు చెల్లుబాటు

**గొల్లప్రోలు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:**
: గొల్లప్రోలు మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ పదవులకు దాఖలైన నామినేషన్ల పరిశీలన పూర్తయింది. చైర్‌పర్సన్ పదవికి 9 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటైనట్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు. వీరిలో జనసేన నుంచి నలుగురు, వైసీపీ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ నుంచి ఒకరు, స్వతంత్ర అభ్యర్థి ఒకరు




ఉన్నారు.అదేవిధంగా వార్డు కౌన్సిలర్ స్థానాలకు సంబంధించి 113 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటయ్యాయి. వీరిలో జనసేన నుంచి 59 మంది, వైసీపీ నుంచి 32 మంది, టీడీపీ నుంచి 16 మంది, బీజేపీ నుంచి ముగ్గురు, స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు ఉన్నారు.నామినేషన్ల పరిశీలన అనంతరం అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత రావడంతో గొల్లప్రోలు మున్సిపల్ ఎన్నికల రాజకీయ సమీకరణాలు మరింత ఆసక్తికరంగా మారాయి. ఈ వివరాలను గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి అక్టోబర్ 19న వెల్లడించారు.

# ఘనంగా బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా పూజ వేడుకలు







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 19 :** బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ (బీసీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 53వ సార్వజనీన దుర్గా పూజ వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా కొనసాగుతున్నాయి. సప్తమి, అష్టమి, నవమి వేడుకలు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలకు పైగా వివిధ వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి, సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహిస్తున్న బీసీఏ సేవలను ఆయన అభినందించారు. నగరంలోని కాకుండా కోల్‌కతా, ముంబై, ఢిల్లీ నగరాలకు చెందిన ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. విజయదశమి సందర్భంగా ఉదయం 11 గంటలకు పుష్పాంజలితో పాటు అమ్మవారికి మాయేర్ బరణ్, సిందూర్ ఖేలా కార్యక్రమాలను నిర్వహించి సాయంత్రం అమ్మవారి నిమజ్జన ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సంజయ్ పాన్, సహాయ ప్రధాన కార్యదర్శి,డాక్టర్ త్రిషీతా ముఖర్జీ , సౌరభ్ బెనర్జీ, బర్నాలి బోస్, డాక్టర్ ప్రసెన్‌జిత్ రాయ్, సావిక్ ఛటర్జీ, సుబ్రతో మల్లిక్, సర్మిలి బెనర్జీ, సౌమ్యరూప మల్లిక్, బైశాలి చక్రవర్తి, శిబాని మైతీ, అనితా దాస్‌గుప్తా, బిప్లబ్ ముఖోపాధ్యాయ్, శ్రీ ఎస్.ఎన్. సిన్హాతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# ఆకట్టుకున్న.. నిర్విరామ సినీ సంగీత విభావరి










**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 19:** ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకమ్మ 12 గంటల నిర్విరామ సంగీత విభావరి 121 పాటలతో, 16 మంది గాయనీమణులతో కలసి పాడి ఇంటర్నేషనల్ వండ ర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు.

వరల్డ్ మ్యూజిక్ డే సందర్భంగాసప్తస్వరాలు ఆధ్వర్యంలో నిర్వ హించిన సంగీత విభావరి కార్య క్రమంలో సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ గాయకుడు వెంకట రమణ (చిన్నా పటేల్) 16మంది గా యనీమణులతో నిర్విరామం గా గానం చేసి వరల్డ్ రికార్డ్స్ సొం తం చేసుకున్నారు. అనంత రం జరిగిన సభ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగావంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు, ప్రముఖ గాయకుడు డాక్టర్ త్రినాధరావు, వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు బింగి నరేందర్ గౌడ్, సిహెచ్ వెంకటాచారి సమక్షంలో వెంకటరమణకు రికార్డ్స్ బహుకరించి మాట్లా డారు. వెంకటరమణ సుమధుర గాయకుడు అని అన్నారు. కరీం నగర్ జిల్లా జగిత్యాలకు చెందిన వెంకటరమణ వృత్తి రీత్యా దు బాయిలో నివసిస్తూ సంగీత రం గంలో రాణించడం గొప్ప విష యం అని, ఆయన భవిష్యత్తు లో మరెన్నో రికార్డ్స్ సాధించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాయనీమణులు సాయి పావని, స్నేహ హసంతి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలకు ట్యాంక్‌బండ్ వేదిక..
## 700 మంది కళాకారులతో సాంస్కృతిక సంబరం









**హైదరాబాద్, అక్టోబర్ 19:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద వైభవంగా జరిగాయి. హుస్సేన్‌సాగర్ పరిసరాలు రంగురంగుల పూల బతుకమ్మలతో కళకళలాడాయి. మహిళలు, యువతులు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ వేడుకల్లో సుమారు 700 బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దాదాపు 700 మంది కళాకారులు 30 సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించి తెలంగాణ జానపద వైభవాన్ని చాటారు. పేరిని, గుస్సాడీ, ఒగ్గు డోలు, డప్పు వంటి కళారూపాలు ప్రేక్షకులను అలరించాయి. లేజర్ షో, బాణసంచా కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి.

తెలంగాణ పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ మహిళల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది. తరతరాలుగా వస్తున్న బతుకమ్మ పాటలు, పూలను పేర్చే విధానాలు, సంప్రదాయ నృత్యాలను భవిష్యత్తు తరాలకు అందించడం ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం. విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు సైతం బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తూ తమ సాంస్కృతిక మూలాలను కాపాడుకుంటున్నారు.

# కలం ఖడ్గం గా నిరంకుశత్వ పాలన ను ఎదిరించిన షోయబుల్లా ఖాన్







**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 19:** నిజం పాలనలో అణచివేత రజాకార్ల దుర్మార్గాల కు వ్యతిరేకం గా కలాన్ని ఖడ్గం చేసుకుని ఎదురించిన షోయబుల్లా ఖాన్ కు తెలంగాణ చరిత్రలో శాశ్వత స్థానం ఉంటుందని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాలేశ్వరం శంకరం అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా షోయబుల్లా ఖాన్ యాది లో సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శంకరం మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జర్నలిజం లో పట్టా పొందిన షోయబ్ స్వయం గా ఇమ్రోజ్ దిన పత్రిక స్థాపించి నాడు రజాకార్ల దారుణాలు తన వ్యాసాల ద్వారా ప్రజలను చైతన్య పరచిన నిజాయితీ నిర్భయానికి ప్రతీక గా నిలిచారు అని చెప్పారు రజాకార్లు ఆయన పై పగ బట్టి చెప్పుల్ బజార్ లోని ఆయన కార్యాలయం నుండి బయటకు వచ్చిన సమయం లో చేతులు నరికి హత్య చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు ఆయన చూపిన మార్గం లో అనుసరించటం నేడు పత్రికా రంగం లో ఉన్నవారి బాధ్యత అని అప్పుడే ఆయనకు నివాళి అని కోరారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహనీయులు జీవితాలు గుర్తు చేసుకునే ప్రయత్నం లో వారి జన్మ దిన తేదీలలో వీలును బట్టి యాది లో పేరిట గాన సభ తరచూ కార్యక్రమాలు నిర్వహిస్తోంది అని తెలిపారు వేదిక పై గాయని శ్రీదేవి సుందరవల్లి సామాజిక కార్యకర్త లు నైషధం సత్యనారాయణ పి ఎస్ ఆర్ మూర్తి పాల్గొన్నారు









# జయహో రామానుజ' చిత్రం దసరా స్పెషల్ ఇంటర్వ్యూ




అక్టోబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'జయహో రామానుజ'




**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 19:** దసరా పండుగ ప్రత్యేక సందర్భంగా 'జయహో రామానుజ' చిత్రానికి సంబంధించిన ప్రత్యేక కామన్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో సినిమా విశేషాలు, చిత్ర కథాంశం, నటీనటుల అనుభవాలు, చిత్ర నిర్మాణానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.దసరా స్పెషల్‌గా రూపొందించిన ఈ ఇంటర్వ్యూ ద్వారా ప్రేక్షకులకు సినిమా గురించి మరిన్ని ఆసక్తికర విషయాలు తెలియనున్నాయి. 'జయహో రామానుజ' చిత్రం అక్టోబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 24 తేదీ థియేటర్లలో 'జయహో రామానుజ' చిత్రం విడుదల కానుంది.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136